ది క్రైమ్ న్యూస్
Crime News
తెలుగు దినపత్రిక

మంగళవారం, ఫిబ్రవరి 18, 2025 | సంపుటి - 20 | సంచిక 141 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


# ఢిల్లీ పరిసరాల్లో స్వల్ప ప్రకంపనలు




## రిక్టర్ స్కేల్ పై భూకంపం తీవ్రత 4.0 గా నమోదు
## అప్రమత్తంగా ఉండాలని ప్రధాని మోడీ హెచ్చరిక

న్యూఢిల్లీ : దేశ రాజధాని న్యూఢిల్లీతో పాటు పలు పరిసర ప్రాంతాల్లో సోమవారం భూకంపం సంభవించింది. తెల్లవారుజామున 5.30 గంటల ప్రాంతంలో ప్రకంపనలు చోటు చేసుకోవడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. తెల్లవారు జాము కొద్ది సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో భయాందోళనలకు గురైన ప్రజలు భయంతో రోడ్లపైకి పరుగులు తీశారు. రిక్టర్ స్కేల్ పై భూకంపం తీవ్రత 4.0 గా నమోదు అయింది. ఢిల్లీతోపాటు నోయిడా, గురుగాం ప్రాంతాల్లో భూప్రకంపనలు సంభవించాయి.

మిగతా 2లో



# కొత్త రేషన్ కార్డుల జారీకి సిఎం ఆదేశం

## ఎన్నికల కోడ్ అమల్లో లేని జిల్లాల్లో సత్వర చర్యలు
## అధికారులతో సమీక్షించిన సిఎం రేవంత్




**ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోలేని జిల్లాలో వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని అధికారులను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో పౌరసరఫరాల శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ, కొత్త కార్డుల జారీపై అధికారులతో చర్చించారు. అలాగే.. ప్రభుత్వం జారీ చేయనున్న కొత్త రేషన్ కార్డులకు సంబంధించి పలు డిజైన్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అర్హులందరికి రేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు.**

హైదరాబాద్ : వచ్చే ఉగాది నుంచి రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఒకసారి రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీమళ్లీ దరఖాస్తు చేసుకోవద్దని.. ఈ మేరకు ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. జనవరి 26న కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియను తెలంగాణ ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. అయితే, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియ ఆగిపోయింది. కొందరికి రేషన్ కార్డులు జారీ చేసి.. మరికొందరికి ఇవ్వకపోవడంతో దరఖాస్తుదారుల్లో అయోమయం నెలకొంది. దీంతో అప్రమత్తమైన సీఎం రేవంత్.. రేషన్ కార్డుల జారీపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎమెల్సీ కోడ్ అమల్లో లేని జిల్లాలో వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలని ఆదేశించారు. ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే.. ఖమ్మం, నల్లగొండ, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలో మాత్రం ఎన్నికల కోడ్ అమల్లో లేదు.

మిగతా 2లో

# ఇసుక అక్రమ దందాపై కఠిన చర్యలు

- అక్రమార్కులపై చర్యలకు ఆదేశం
- వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు
- క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించాలి
- అధికారులకు సిఎం రేవంత్ ఆదేశాలు 2

హైదరాబాద్ : ఇసుక అక్రమ రవాణాపై కొరడా ఝుళిపించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అక్రమార్కులను వదిలేది లేదని హెచ్చరించారు. అక్రమదందాకు పాల్పడుతున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశంచారు.



# ఓ పెళ్లి మంటపంలో అరుదైన దృశ్యం

## దండలు మార్చుకున్న కెసిఆర్ దంపతులు

గజ్వేల్ : గజ్వేల్‌లో అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. ఓ పెళ్లికి హాజరైన కెసిఆర్ దంపతులకు అక్కడ అనుకోని ఘటన ఎదురయ్యింది. సోమవారం కెసిఆర్ బర్త్‌డే కావడంతో నిర్వాహకులు దండలు తెచ్చి ఇవ్వడంతో కెసిఆర్ దంపతులు పరస్పరం మార్చుకున్నారు. ఇకపోతే కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఎర్రవెల్లిలోని తన ఫామ్ హౌస్ కు అభిమానులు, పార్టీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డితో పాలు పలువురు కీలక నేతలు కేసీఆర్‌ను కలవడానికి వచ్చారు. కేసీఆర్‌ను కలిసి బర్త్ డే విషెస్ చెప్పారు. భారీగా తరలివచ్చిన అభిమానులకు కేసీఆర్ ఫామ్ హౌస్ బాల్కనీ నుంచి అభివాదం తెలిపారు. కేసీఆర్ ఇవాళ ఫిబ్రవరి 17న 71వ పుట్టిన రోజు జరుపుకుంటున్న సంగతి తెలిసిందే..

మిగతా 2లో

# నీ వారసత్వానికి అర్హులుగా ఉంటానికి ప్రతిక్షణం కృషి చేస్తా



## మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్

హైదరాబాద్ : కారణజన్ముడు కేసీఆర్ కొడుకుగా పుట్టడం తన పూర్వజన్మ సుకృతమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ కేవలం తనకు మాత్రమే కాదు యావత్ తెలంగాణ జాతికి హీరో అని పేర్కొన్నారు. ఉద్యమం కోసం నడుం బిగించిన నాడు మీడియా లేదు, మద్దతు లేద గుర్తుచేశారు. మీడియా, మనీ, మజిల్ పవర్ లేకుండా తెలంగాణను సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఉద్యమాన్ని నడిపారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలిలో విపక్ష నేత మధుసూధనా చారి, ఎమ్మెల్యే హరీశ్ రావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణను స్వప్నించి సాకారం చేసిన మహోన్నతుడు కేసీఆర్ అని చెప్పారు.

2లో



# ప్రారంభమైన పెద్దగట్టు జాతర

## ఎటుచూసినా జనసంద్రం...
## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డి ప్రత్యేక పూజలు 2

సూర్యాపేట : శ్రీ లింగమంతులస్వామి (పెద్దగట్టు) జాతర ప్రారంభమైంది. ఆదివారం అర్ధరాత్రి దేవరపెట్టె చేరుకోవడంతో దురాజ్ పల్లి పెద్దగట్టు జాతర ప్రారంబ మైంది. 'ఓ లింగ ఓ లింగా' నామస్మరణతో పెద్దగట్టు మారుమ్రోగుతోంది. గుట్ట చుట్టూ వాహనాలు చేరి.. జాతర భక్త జనసంద్రంగా మారింది. సోమవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి లింగమంతుల స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. జాతర సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలకు జిల్లా కలెక్టర్ సెలవులు ప్రకటించారు. గా తెలంగాణలో సమ్మక్క సారలమ్మ జాతర తరువాత రెండో అతిపెద్ద జాతరగా పేరొందిన సూర్యాపేట శ్రీ లింగమంతులస్వామి (పెద్దగట్టు) జాతర ఆదివారం రాత్రి ప్రారంభమైంది. జాతరలో కీలకమైన దేవరపెట్టె (అందెనపు చౌడమ్మ, లింగమంతుల స్వామి ఉత్సవ మూర్తులు)కు ఆనవాయితీ ప్రకారం కేసారం

# వరుస నష్టాల నుంచి తేరుకున్న మార్కెట్లు

## చివరలో స్వల్ప లాభాలతో ముగింపు



ముంబై : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలు వాణిజ్య యుద్ధాలకు కారణమవుతానే భయంతో ప్రపంచ మార్కెట్లు వరుస నష్టాలను ఎదుర్కొంటున్నాయి. వరుసగా ఎనిమిది రోజులు భారీ నష్టాలతో నేల చూపులు చేసిన దేశీయ సూచీలు సోమవారం కాస్త ఊపిరి పీల్చుకున్నాయి. సోమవారం ఉదయం కూడా స్టాక్ మార్కెట్లు నష్టాలతోనే ప్రారంభమయ్యాయి. అయితే చివర్లో నష్టాల నుంచి బయటపడి లాభాలతో రోజును ముగించాయి. ముఖ్యంగా భారీ నష్టాలను చవిచూస్తున్న మిడ్, స్మాల్ క్యాప్ స్టాక్స్ కాస్త కోలుకున్నాయి. గత శుక్రవారంతో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 300 పాయింట్లు నష్టంతో రోజును ప్రారంభించిన సెన్సెక్స్

మిగతా 2లో

# ఆర్టీసీ ప్రయాణికులకు గుడ్‌న్యూస్

## తెలంగాణ టు బెంగళూరు వెళ్లే ప్రయాణికులకు 10శాతం రాయితీ




2

హైదరాబాద్ : తెలంగాణ ఆర్టీసీ ప్రయాణికులకు కాంగ్రెస్ ప్రభుత్వం మరోగుడ్‌న్యూస్ చెప్పింది. ఇప్పటికే తెలంగాణలో మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా ఆధార్ కార్డ్ ఉన్న ప్రతి మహిళకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న విషయం తెలిసిందే.

# బిజెపితో తెలంగాణకు ఒరిగిందేమీ లేదు



2

## పట్టభద్రులు కాంగ్రెస్‌కే ఓటేయాలి: మంత్రి జూపల్లి

నిజామాబాద్ : బీజేపీ వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆలస్యమైందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బిజెపి వల్ల తెలంగాణకు ఒరిగిందేమీ లేదన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా ఒక్క సమస్య కూడా తీరడం లేదన్నారు. బీఆర్ఎస్, బీజేపీలు నిరుద్యోగులను మోసం చేసే పార్టీలని.. పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్లు ఆలోచించి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. సోమవారం మంత్రి జూపల్లి నిజామాబాద్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటమి భయంతోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ పోటీ చేయడం లేదన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య లోపాయికారీ ఒప్పందం కుదరిందని.. ఇందులో భాగంగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని నిలబెట్టలేదని ఆరోపించారు.

# ఢిల్లీ పరిసరాల్లో స్వల్ప ప్రకంపనలు

దేశ రాజధాని ఢిల్లీలో స్వల్ప భూప్రంకపనలు వచ్చాయని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ ఎక్స్ వేదికగా తెలిపింది. భూకంప కేంద్రం లోతు కేవలం 5 కిలోమీటర్లు మాత్రమేనని స్పష్టం చేసింది. కొన్ని సెకన్ల పాటు మాత్రమే భూమి కంపించడంతో భయాందోళనలకు గురైన జనం ఇళ్లలోంచి బయటకు పరుగులు తీశారు. మంచం నుండి కిటికీ వరకు ప్రతిదీ కదలడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. దిల్లీ, నోయిడా, గురుగ్రామ్ ప్రాంతాల్లో కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 4.0గా నమోదైంది. ధౌలా కాన్‌లోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ కాలేజీ సమీపంలో 5 కిలోమీటర్ల భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రకంపనలు సంభవించిన సమయంలో భారీ శబ్దం వినిపించడంతో ప్రజలు భయభ్రాంతులకు లోనయ్యారు. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. ఢిల్లీలో సంభవించిన భూకంపంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. మళ్లీ భూప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని... అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయని, ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. భద్రతా చర్యలు పాటించాలని, పరిస్థితులను అధికారులు సునిశితంగా పరిశీలిస్తున్నారని ప్రధాని మోదీ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. 'దిల్లీ, పరిసర ప్రాంతాల్లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలి. భద్రతా చర్యలు పాటించాలి. మళ్లీ ప్రకంపనలు వచ్చే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలి. పరిస్థితులను అధికారులు సునిశితంగా పరిశీలిస్తున్నారని ప్రధాని మోదీ వెల్లడించారు.

# ఆర్టీసీ ప్రయాణికులకు గుడ్‌న్యూస్

ప్రయాణ ఛార్జీలో ఏకంగా 10 శాతం రాయితీని ప్రకటించింది. అయితే ఇది అన్ని రూట్లలో కాదు. తెలంగాణ నుంచి బెంగళూరుకు ప్రయాణించే వారికి టిక్కెట్ ధరలో పది శాతం రాయితీ కల్పిస్తున్న ప్రకటించింది. బెంగళూరు రూట్‌లో నడిచే అన్ని సర్వీసుల్లోనూ రానుపోనూ ఈ రాయితీ వర్తించనుంది. ఈ రాయితీ వల్ల ఒక్కొక్కరికి రూ.100 నుంచి రూ.160 వరకూ ఆదా అవుతుందని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ రూట్ లో టికెట్ల ముందస్తు రిజర్వేషన్ కోసం వెబ్ సైట్‌ని సంప్రదించాల్సింది సూచించారు. అయితే తెలంగాణ నుంచి చాలా మంది బెంగళూరు సిటీకి వెళ్తుంటారు. వ్యాపార పనులపై, అలాగే ఉద్యోగ రిత్యా అక్కడ పనిచేసే వారు కూడా తరచూ బెంగళూరుకు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. ఇలాంటి వారికి ఇప్పుడు టీజీఎస్ ఆర్టీస్ ప్రకటించిన ఈ రాయితీ ఎంతో మేలు కూరుతుంది.

# వరుస నష్టాల నుంచి తేరుకున్న మార్కెట్లు

ఆ తర్వాత మరింత నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో 600 పాయింట్లకు పైగా కోల్పోయి 75, 294 వద్ద ఇంట్రాడే కనిష్టానికి పడిపోయింది. అయితే మధ్యాహ్నం తర్వాత కాస్త కోలుకుంది. చివరకు 57 పాయింట్ల స్వల్ప లాభంతో 75, 996 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. ఉదయం 22, 750 కంటే కింద పడిపోయి ఆ తర్వాత కోలుకుంది. చివరకు 30 పాయింట్ల స్వల్ప లాభంతో 22, 959 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో మనప్పురం ్ ÷నాన్స్, సీజీ పవర్, అశోక్ లేలాండ్, ఆస్ట్రాల్ లిమిటెడ్ షేర్లు లాభాలను ఆర్జించాయి. పీబీ ఫిన్‌టెక్, మహీంద్రా అండ్ మహీంద్రా, సుప్రీమ్ ఇండస్ట్రీస్, వరుణ్ బేవరేజెస్ షేర్లు నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 195 పాయింట్లు లాభపడింది. బ్యాంక్ నిఫ్టీ 159 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 86.88గా ఉంది.

# రాష్ట్ర కాంగ్రెస్‌లో అయోమయ పరిస్థితులు ?

## దీపాదాస్ మున్షీ మార్పు దేనికి సంకేతం

## మీనాక్షి నటరాజన్ నియామకం కలసి వచ్చేనా

హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ శ్రేణులను ఏకతాటిపైకి తేవడం, ప్రభుత్వంతో సమన్వయం చేయడంలో కాంగ్రెస్ వ్యవహారాల రాష్ట్ర ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ పూర్తిగా విఫలం అయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. ఆమె పెద్దగా ప్రభావం చూపలేకపోయార. అలాగే పార్టీ శ్రేణులు కలసి నడిచేలా చేయలేకపోయారన్న అపవాదు ఉంది. ఈ క్రమంలో అనూహ్యంగా అమెను మార్చారు. ఆమె స్థానంలో మీనాక్షి నటరాజన్ ను నియిమించారు. నిజానికి ఇది ఊహించని పరిణామం. ఇకపోతే బిఆర్‌ఎస్ ప్రభుత్వం అవినీతిలో మునిగిందంటూ విమర్శలు చేస్తున్న సిఎం రేంవత్ , మంత్రులు తమ హయాంలో జరుగుతున్న అవినీతి గురించి పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. అందకే అవినీతి విషయంలో కూడా ప్రభుత్వంపై విమర్శలు మొదలయ్యాయి. కొంత మంది మంత్రులు ఒంటెద్దు పోకడలతో ఉన్నారు. ఇలాంటి వారిని మందలించి దారికితేవడంలో దీపాదాస్ మున్షీ విఫలం అయ్యారు. అలాగే ప్రభుత్వంలో తమకు ప్రాధాన్యం లేకుండా పోతోందని కొందరు శాసనసభ్యులు వాపోతున్నారు. వారు ప్రత్యేకంగా గ్రూప్ మీటింగ్‌లు పెట్టుకుంటున్నారు. ఎమ్మెల్యేలలో నెలకొన్న ఈ భావన అసంతృప్తికి దారి తీయకముందే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మేల్కొనడం మంచిది. అందుకే ముందుగా దీపాదాస్‌పై వేటు పడిందన్న విమర్శా ఉంది. పార్టీ ఫండ్ కోసం తెలంగాణపై ఆధారపడుతున్న కాంగ్రెస్ అధిష్ఠానం ప్రభుత్వ పనితీరు మెరుగుకు మార్గదర్శనం చేయలేని పరిస్థితిలో ఉంది. కర్ణాటక కాంగ్రెస్ నాయకులు చేతులెత్తేయడంతో ప్రతి అవసరానికీ కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణపై ఆధారపడుతోంది. ఈ కారణంగా ప్రభుత్వంలో అవినీతి పెరగడానికి ఆస్కారం ఏర్పడుతోంది. ఈ క్రమంలోనే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని మార్చడం ద్వారా కాంగ్రెస్ అధిష్ఠానం వ్యతిరేక సందేశం ఇచ్చిందని అంటున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా బాలారిష్టాలను అధిగమించలేదన్న భావన విస్తృతంగా ఉంది. ఈ కారణంగా ఎన్నికల ఫలితాల తర్వాత డీలా పడిపోయిన భారత రాష్ట్ర సమితిలో భవిష్యత్తుపై ఆశలు చిగురిస్తున్నాయి. మరోవైపు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడే ప్రమాదం పొంచి ఉండటం కూడా రేవంత్ సర్కార్‌కు సవాలు కానుంది. సుప్రీంకోర్టు ఎలాంటి తీర్పును ఇస్తుందో అన్న ఆసక్తి నెలకొంది. తమకు అనుకూలంగా తీర్పు వస్తుందన్న భరోసాలో బిఆర్ఎస్ ఉంది. సుప్రీం తీర్పు వల్ల ఉప ఎన్నికలు వస్తే ఫలితం ఎలా ఉంటుందోనన్న బెంగ పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలలో ఉంది. ఈ కారణంగా వారిలో కొందరు సొంతగూటికి చేరే ఆలోచన చేస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఇదే జరిగితే రేవంత్ సర్కార్‌కు నైతికంగా దెబ్బ తినగలదు.. కేటిఆర్ పదేపదే చెబుతున్నట్లుగా ప్రజలు బిఆర్ఎస్ పాలనకోసం ఎదురుచూడడం లేదుగానీ, కాంగ్రెస్ ప్రభుత్వంపై మాత్రం పెదవి విరుస్తున్నారు. ఇకపోతే ఎదురుదాడి చేసే క్రమంలో సిఎం రేవంత్ రెడ్డి చేస్తున్న విమర్శలు లేదా వ్యాఖ్యలు లేనిపోని అనర్థాలను తీసుకుని వస్తున్నాయి.

# కొత్త రేషన్ కార్డుల జారీకి సిఎం ఆదేశం

సీఎం ఆదేశాలతో ఈ మూడు జిల్లాల్లో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ షురూ కానుంది. తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి కమిషనర్ శాసనాలు ఇవ్వడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ అర్హులందరికీ అందుబాటులోకి రానివ్వాలని, ఈ ప్రక్రియ త్వరగా ప్రారంభించమని ఆయన్ని కోరారు. ఈ సమీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్న జిల్లా కేంద్రాలు మినహాయించి మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ వంటి జిల్లాల్లో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను ప్రారంభించనున్నారు. రేషన్ కార్డుల తొలగింపు విధానంలో ఎన్నికల కోడ్ ఉనికి చాలా సమయానికి మలచేందుకు గమనించి, మొదటి సారి ఎంపిక చేయడానికి ప్రత్యుత్తరంగా జారీ లో తిరుగుబాటు పనిలో దీర్ఘ కార్యక్రమాలు ఉండాయి.

# ప్రారంభమైన పెద్దగట్టు జాతర

గ్రామంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవరపెట్టెను ఊరేగింపుగా ఆదివారం అర్ధరాత్రికి దురాజ్‌పల్లిలోని పెద్దగట్టుకు చేర్చారు. దీంతో జాతర ప్రారంభమైనట్లు నిర్వాహకులు ప్రకటించారు. కేసారంలోని మెంతబోయిన వంశస్తులకు చెందిన దేవరగుడిలో దేవరపెట్టెకు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మున్నా, గొర్ల, కులస్తులతోపాటు సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీషరెడ్డి, తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేషరెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఇక, పెద్దగట్టు జాతర నేపథ్యంలో హైదరాబాద్-విజయవాడ మార్గంలో ట్రాఫిక్ మళ్లింపు చేస్తున్నామని కోదాడ డీఎస్పీ ఎం. శ్రీధర్‌రెడ్డి తెలిపారు. విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు కోదాడ సమీపంలోని బాలాజీనగర్ ఫ్లైఓవర్ వద్ద ట్రాఫిక్‌ను మళ్లించి, హుజుర్‌నగర్, మిర్యాలగూడ, నల్లగొండ, నార్కెట్‌పల్లి మీదుగా హైదరాబాద్‌కు పంపుతారు. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే వాహనాలను కూడా అదే మార్గంలో కోదాడ వద్ద జాతీయ రహదారితో కలవనున్నాయి. ఈ నెల 20వ తేదీ వరకు ఈ ట్రాఫిక్ మళ్లింపు ఉంటుంది.

# ఇసుక అక్రమ దందాపై కఠిన చర్యలు

సోమవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, ఈ సమస్యపై సమగ్రంగా చర్చించారు. అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అణచివేయాలని సంబంధిత శాఖల అధికారులను సీఎం ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా ఇసుక సరఫరా అందించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందుకు తగినంత ఇసుక కావాలంటే ముందుగా అక్రమార్కులపై కొరడా ఝుళిపించాలని సీఎం సూచించారు. ఇదిలా ఉండిగా ఇందిరమ్మ పథకం కింద లబ్దిదారులకు రూ. 5 లక్షలు అందించనున్నారు. వాళ్ల ఖర్చును తగ్గించేందుకు ఇసుకను ఉచితంగా అందించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంది. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని విజయవంతంగా అమలు చేయడానికి అక్రమ రవాణా అడ్డుకట్ట తప్పనిసరి అని సీఎం పేర్కొన్నారు. అందుకే, అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపడంతోపాటు, ప్రభుత్వ పథకాలకు అవసరమైన ఇసుక సరఫరా నిరాటంకంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో ఎక్కడా మంచినీటి సమస్యరాకుండా చూడాలని సాగు,తాగునీటిపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు జారీచేశారు. ఎండాకాలంలో ఎక్కడా తాగు,సాగునీటి సమస్య రావొద్దని..ప్రణాళిక ప్రకారం అధికారులు ముందుకెళ్లాలని ఆదేశించారు. ఎండలు పెరిగే కొద్దీ గడ్డు పరిస్థితులు తలెత్తుతాయి..రాబోయే 3 నెలలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయికెళ్లి పరిస్థితులను అంచనా వేయాలని చెప్పారు. పంటలు ఎండిపోకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు సీఎం రేవంత్. కొత్త రేషన్ కార్డులు జారీ, తాగు, సాగునీరు, ఇసుక అక్రమ రవాణాపై సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.రాష్ట్రంలోని జలాశయాల్లో నీటి నిల్వలపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు.ప్రాజెక్టుల్లో నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాల వారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.శ్రీశైలం,నాగార్జున సాగర్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు రేవంత్. నిర్ణీత కోటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా చూడాలి.. దీని టెలిమెట్రీ విధానం అమలు చేయాలని ఆదేశించారు. టెలిమెట్రీ విధానానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రాష్ట్రంలోని ఇసుక రీచ్‌లలో వెంటనే తనిఖీలు చేపట్టాలని సీఎం రేవంత్.. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని సంబంధిత శాఖ అధికారులకు చెప్పారు. ఓవర్ లోడ్, అక్రమ రవాణాపై విజిలెన్స్ దాడులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ఢిల్లీ బీజేఎల్పీ సమవేశం 19కి వాయిదా

## సిఎం ఎంపికలో బిజెపి మల్లగుల్లాలు

న్యూఢిల్లీ : ఢిల్లీ బీజేపీ శాసనసభాపక్ష సమావేశం వాయిదా పడింది. సోమవారం జరగాల్సిన బీజేఎల్పీ సమావేశాన్ని అధిష్ఠానం ఫిబ్రవరి 19 వతేదీ మంగళవారానికి వాయిదా వేసింది. దీంతో తదుపరి సిఎం ఎవరన్న విషయం మరింత ఆలస్యం కానుంది. 8ననే ఫలితాలు వచ్చినా సిఎం అభ్యర్థిని ఎంపికచేయడంలో బిజెపి మల్లగుల్లాలు పడుతోంది. సోమవారం ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ఎవరనే విషయానికి తెరపడుతుందని అంతా భావించారు. కాగా, ఢిల్లీ పార్టీ కార్యాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు జరగాల్సిన సమావేశం వాయిదా పడింది. దీంతో నూతన సీఎంపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ మరో రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఫిబ్రవరి 19న జరిగే సమావేశంలో బీజేఎల్పీ నేతను ఎన్నుకోనున్నారు. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన 48 మంది బీజేపీ ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు. అలాగే కమలం పార్టీ ఎంపీలు సైతం హాజరుకానున్నారు. బీజేఎల్పీ నేత ఎన్నిక తర్వాత ఎమ్మెల్యేలు లెఫ్టినెంట్ గవర్నర్‌ను కలవనున్నారు. ఇప్పటికే ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం కోర్డినేటర్లుగా వినోద్ తావ్డే, తరుణ్ చుగ్‌లను బీజేపీ అధిష్ఠానం నియమించింది. మరోవైపు ఫిబ్రవరి 20న ముఖ్యమంత్రి, మంత్రివర్గ ప్రమాణ స్వీకారానికి తేదీ సైతం ఖరారు చేసింది. కాగా, ఢిల్లీ ముఖ్యమంత్రి రేసులో పర్వేష్ వర్మ(న్యూ ఢిల్లీ), రేఖా గుప్తా (షాలిమార్ బాగ్), విజేందర్ గుప్తా (రోహిణి), సతీష్ ఉపాధ్యాయ్ (మాల్వియా నగర్), ఆశీష్ సూద్ (జనక్‌పురి), పవన్ శర్మ (ఉత్తమ్ నగర్), అజయ్ మహావార్ (ఘోండా) ఉన్నారు. ఏడాది ఫిబ్రవరి 5న జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగరవేసిన సంగతి తెలిసిందే. దాదాపు 27 ఏళ్ల తర్వాత కమలం పార్టీ అక్కడ అధికారంలోకి రానుంది. మొత్తం 70 అసెంబ్లీ స్థానాల్లో 48 స్థానాలను బీజేపీ కైవలం చేసుకుంది. ఆమ్ ఆద్మీ పార్టీ కేవలం 22 స్థానాలకే పరిమితమైంది. ఆ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌తోపాటు పలువురు కీలక నేతలు ఓటమి పాలయ్యారు. కాగా, ప్రస్తుతం ఢిల్లీ సీఎం ఎవరనే విషయం ఉత్కంఠ కొనసాగుతోంది

# కెంటకీ వరదల్లో 8కి చేరిన మృతుల సంఖ్య

## జార్జియా, ఫ్లోరిడాలకు టోర్నడో హెచ్చరికలు జారీ

న్యూయార్క్ : అమెరికాలోని కెంటకీలో వచ్చిన మెరుపు వరదల్లో మృతుల సంఖ్య పెరిగి 8కి చేరింది. అక్కడి ఒబియాన్ నదికి సంరక్షణగా నిర్మించిన కట్ట తెగిపోవడంతో ఒక్కసారిగా సమీప ప్రాంతాలు జలమయం అయ్యాయని ఒబియాన్ కౌంటీ మేయర్ వెల్లడించారు. ఆ ప్రాంతంలో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. దీంతోపాటు ఆ ప్రాంతంలో విపత్తు సంభవించినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. దీంతోపాటు ఫెడరల్ సహాయాన్ని కూడా ఆయన కేటాయించారు. జార్జియా, ఫ్లోరిడాలకు టోర్నడో హెచ్చరికలు జారీ చేశారు. ఆదివారం వచ్చిన వరద నుంచి వందల మందిని రక్షించినట్లు రాష్ట్ర గవర్నర్ ఆండీ బెషీర్ వెల్లడించారు. ఈ సంఖ్య 1,000 వరకు ఉంటుందన్నారు. ఈ ప్రాంతంలో చాలాచోట్ల రోడ్లు మునిగిపోయాయి. కెంటకీలోని రివర్ మెడికల్ సెంటర్ ప్రాంతానికి కూడా వరద నీరు చొచ్చుకు రావడంతో చాలామంది పేషెంట్లను ఇతర ప్రాంతాలకు తరలించారు. 39,000 ఇళ్లల్లో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. బలమైన గాలులు వీస్తుండటంతో మరిన్ని ప్రాంతాల్లో కరెంటు నిలిచిపోవచ్చని భావిస్తున్నారు. ఇక అమెరికా ఉత్తర ప్రాంతంలో ప్రాణాలు తోడేసేంత చలి ఉంది. జార్జియా, ఫ్లోరిడాలకు టోర్నడో హెచ్చరికలు జారీ అయ్యాయి. అట్లాంటాలో చెట్టు విరిగి ఇంటిపై పడటంతో ఒక వ్యక్తి మరణించారు. ఆర్కిటిక్ నుంచి వీస్తున్న చలిగాలుల కారణంగా నార్త్, సౌత్ డకోటా, మిన్నెసోటలోని కొన్నిచోట్ల -45.6 డిగ్రీల సెంటీగ్రేడ్‌కు ఉష్ణోగ్రత పడిపోయింది.

# అప్పుల బాధ్యతో నలుగురి ఆత్మహత్య

## కర్ణాటక మైసూరులో ఘటన

బెంగళూరు : అప్పుల బాధ తట్టుకోలేక ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఆత్మహత్య చేసుకున్న ఘటన కర్నాటకలోని మైసూరులో జరిగింది. విశ్వేశ్వరయ్య నగర్‌లో నివసిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. అప్పుల వారి ఒత్తిడి భరించలేకే ఓ కుటుంబం బలవంతంగా ప్రాణాలు తీసుకున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. మృతులను మైసూర్‌కు చెందిన వ్యాపారి చేతన్ (45), అతని భార్య రూపాలి (43), కుమారుడు కుశాల్ (15), చేతన్ తల్లి ప్రియంవద (65) గా గుర్తించారు. భార్య, కుమారుడు, తల్లికి విషమిచ్చి చంపిన అనంతరం చేతన్ ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఆత్మహత్యకు ముందు చేతన్ అమెరికాలో ఉన్న అతడి సోదరుడికి కాల్ చేసి, తాము కొంతకాలంగా ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని.. అప్పుల వారినుంచి వస్తున్న ఒత్తిడిని తట్టుకోలేక కుటుంబంతో సహా ప్రాణాలు తీసుకుంటున్నట్లు చెప్పి ఫోన్ కట్ చేశాడు. అతడి సోదరుడు తిరిగి చాలాసార్లు ఫోన్ చేసినా ఎలాంటి స్పందన లేకపోవడంతో స్థానికంగా ఉన్న బంధువులకు విషయం చెప్పాడు. వెంటనే వారు మైసూర్‌లో చేతన్ కుటుంబం నివసిస్తున్న సంకల్ప్ సెరీన్ అపార్ట్‌మెంట్‌కు చేరుకున్నారు. అయితే అప్పటికే అపార్ట్‌మెంట్‌లోని తమ ఎ÷-లాట్‌లో చేతన్ ఉరివేసుకుని కనిపించగా, అతడి భార్య, కుమారుడు విగతజీవులుగా పడిఉన్నారు. పక్కనే ఉన్న మరో అపార్ట్‌మెంట్‌లోని ఎ÷-లాట్‌లో అతడి తల్లి మృతదేహం కనిపించింది. ఈ సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని స్థానికులను విచారించారు. ఈ కుటుంబం గత పదేళ్లుగా అపార్ట్‌మెంట్‌లో నివసిస్తోందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నట్లు ఎప్పుడూ కనిపించలేదని వారు తెలిపారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# నీ వారసత్వానికి అర్హులుగా ఉంటానికి ప్రతిక్షణం కృషి చేస్తా

రాష్ట్రంలో ఎవరిని కదిపినా మళ్లీ కేసీఆర్ రావాలంటున్నారని వెల్లడించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలనే లక్ష్యంతో అందరం కలిసి పనిచేద్దామన్నారు. కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ జాతిది వీరోచితమైన చరిత్ర అని మండలిలో విపక్ష నేత మధుసూదనా చారి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఎంతో నష్టపోయిందని చెప్పారు. ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని చూసి కేసీఆర్ చలించిపోయారని తెలిపారు. తెలంగాణ ఏర్పాటును అడ్డుకునేందుకు ఎన్నో కుట్రలు జరిగాయని వెల్లడించారు. స్వరాష్ట్ర ఏర్పాటు తర్వాత కేవలం ఏడాదిలో దేశం మొత్తం మనవైపు చూసేలా తయారు చేశారని చెప్పారు. తెలంగాణను ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. కేసీఆర్ సత్తా ఏంటో చంద్రబాబు, వైస్సార్‌కు తెలుసని వెల్లడించారు.

కేసీఆర్ అంటే నాలుగుకోట్ల మంది ప్రజల భావోద్వేగం : హరీశ్‌రావు

కేసీఆర్ అంటే నాలుగు కోట్ల మంది ప్రజల భావోద్వేగమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్‌కు తెలంగాణకు ఉన్న బంధం పేగు బంధమని చెప్పారు. కేసీఆర్ ది తెలంగాణ ప్రజలది తల్లీబిడ్డల బంధమని తెలిపారు. 1969 మలిదశ ఉద్యమ సమయంలో కేసీఆర్ వయసు 15 ఏండ్లని, అప్పుడే జై తెలంగాణ అని నినదించిన నాయకుడని చెప్పారు. వేల గంటల మేధోమథనం తర్వాత కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టారన్నారు. తెలంగాణ కోసం అన్ని పదవులు త్యాగం చేసిన నాయకుడని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ లాంటి ఎంతోమంది మేధావులు కేసీఆర్ వెంట నడిచారన్నారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ను ఎన్నో రకాలుగా వేధించారని చెప్పారు. తెలంగాణ వచ్చిందంటే కేసీఆర్ మొండి పట్టుదలే కారణమని తెలిపారు.

# ఓ పెళ్లి మంటపంలో అరుదైన దృశ్యం

కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ గా బర్త్ డే విషెస్ చెప్పారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని కోరారు. మంత్రి పొన్నం, ఏపీ డిప్యూటీ సీఎం పవన్, ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్, మంత్రి నారా లోకేష్ కేసీఆర్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో కూడా కేసీఆర్ బర్త్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు బీఆర్ఎస్ నేతలు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు,కార్యకర్తలు పాల్గొన్నారు. హరీశ్ రావు, కేటీఆర్,తలసాని పలువురు నేతలు 71 కిలోల కేక్ కట్ చేశారు.

# బిజెపితో తెలంగాణకు ఒరిగిందేమీ లేదు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన బీసీ కుల గణనను విమర్శించే నైతిక హక్కు బీజేపీ, బీఆర్ఎస్‌కు లేదని అన్నారు. తెలంగాణకు బీజేపీ వల్ల ఒరిగింది ఏమీ లేదని.. ఆ పార్టీ కేవలం మతాన్ని రెచ్చ గొట్టి రాజకీయ పబ్బం గడుపుతుందని విమర్శించారు. దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం గురించిన మాట్లాడే నైతిక హక్కు బీజేపీకి లేదన్నారు.

# ఆరోగ్య సంరోణలో ఇండియా గ్లోబల్ లీడర్

## సీఎస్ఆర్ వైస్ ఛైర్‌పర్సన్ ఉపాసన కామినేని

బోస్టన్ : ఆరోగ్య సంరక్షణ, సరికొత్త ఆవిష్కరణల విషయంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఉందని, అపోలో సీఎస్ఆర్ వైస్ ఛైర్‌పర్సన్ ఉపాసన కామినేని పునరుద్ఘాటించారు. బోస్టన్‌లో జరిగిన హార్వర్డ్ ఇండియా బిజినెస్ ఫోరమ్ 2025లో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఆరోగ్యం విషయంలో నేడు అందివచ్చిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయం తీసుకోవడంతో పాటు, భారత్ అనుసరించే సంప్రదాయ ఆరోగ్య సంరక్షణ పద్ధతులు అనేక సమస్యలకు పరిష్కారం చూపుతున్నాయన్నారు. అంతేకాకుండా, ప్రపంచానికే పరిష్కార మార్గాలను చూపిస్తున్నామని తెలిపారు. హెల్త్‌కేర్ రంగంలో ఏఐ, బిగ్ డేటాను ఏవిధంగా విస్తృతంగా వాడుతున్నదీ.. దాని సాయంతో వ్యాధి లక్షణాలు, నిర్ధారణ, తదితర విషయాలను రియల్‌టైమ్‌లో ఎలా అంచనా వేస్తున్నదీ ఉపాసన వివరించారు. అసలు వ్యాధుల బారిన పడకుండా ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేస్తూనే, ప్రాథమిక దశలోనే వ్యాధులను గుర్తించి తగిన వైద్యం అందించే విషయంలోనూ తన అభిప్రాయాలను పంచుకున్నారు. డిజిటల్ హెల్త్, యూపీఐ చెల్లింపులు, మారుమూల ప్రాంతాలకు టెలిమెడిసన్ ద్వారా వైద్య సేవలు అందించటం, భారత్‌లో ముఖ్యంగా హెల్త్, టెక్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి ఉన్న అవకాశాలపై ప్రధానంగా చర్చించారు. 'భవిష్యత్‌లో ఆరోగ్య సంరక్షణకు చేయాల్సింది వీలైనన్ని ఎక్కువ ఆస్పత్రులు కట్టడం కాదు. ప్రజలకు వాటి అవసరమే రాకుండా చేయటం. భారత్ ఇందుకు సంబంధించిన బ్లూప్రింట్‌ను సిద్ధం చేస్తోందని పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

హైదరాబాద్ : ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో ఇద్దరు మృతి చెందిన సంఘటన సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలో సోమవారం చోటుచేసుకుంది... పోలీసుల వివరాల ప్రకారం... మండలంలోని గొట్టిగార్పల్లి సమీపంలో ఎదురుగా వస్తున్న బైకును ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో మోటారు సైకిల్‌పై వెళ్తున్న ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి జిల్లా దవాఖానకు తరలించారు. మృతులను జహీరాబాద్ మండలం అర్జునాయక్ తాండాకు చెందిన రాథోడ్ శంకర్, పవన్‌గా గుర్తించారు. జహీరాబాద్ నుంచి సిద్ధాపూర్ తాండాలోని తమ బంధువుల ఇంటికి వెళ్తుండగా ప్రమాదం జరిగిందని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రపంచ చరిత్రలోనే అరుదైన మహానాయకుడు తొలి సిఎం కేసీఆర్

- ఆరు దశాబ్దాలుగా తీరని ఆకాంక్షను తన ప్రాణాలు ఫణంగా పెట్టి స్వరాష్ట్రాన్ని సాధించారు
- రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపారు - కేసీఆర్ జన్మదినం తెలంగాణ ప్రజలకు పండగ రోజు
- రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్

**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** మూడు తరాలు కొట్లాడినా నెరవేరని ఆకాంక్ష. మూడున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష ఆరు దశాబ్దాలుగా తీరని ఆకాంక్షను తన ప్రాణాలు ఫణంగా పెట్టి స్వరాష్ట్రాన్ని సాధించారు. కేసీఆర్ సాధించిన తెలంగాణను పదేళ్ల పాటు అనితర సాధ్యంగా పాలించారని ప్రపంచ చరిత్ర అరుదైన మహనాయకులు కేసీఆర్ ని వారి జన్మదినం తెలంగాణ ప్రజలకు పండగ రోజని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. తెలంగాణ తొలి సిఎం కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా రామగుండం నియోజకవర్గం లో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సేవ కార్యక్రమాలు నిర్వహించారు. రామగుండం మెడికల్ కళాశాల ప్రభుత్వ ఆసుపత్రిలో లో 71 మంది రక్తదానం చేశారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మెక్కలను పంపిణీ చేశారు. సింగరేణి రిటైర్డ్ కార్మికులకు సత్కారం చేశారు. ఈశ్వర కృష ఆశ్రమంలో వృద్దులకు అన్నదానం చేశారు. జయదుర్గదేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ కోట్ల గొంతుకలను ఏకంజేసి సబ్బండవర్గాలను జట్టుకట్టి దాస్య శృంఖలాలు తెంపి విజయ బావుటా ఎగరవేసారని ఆరవై ఎళ్ల అకాంక్ష తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. 10 ఎళ్ల కేసీఆర్ పాలన లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసిన ఘనత కేసిఆర్ దని, అన్నివర్గాల ప్రజల గుండెల్లో కేసీఆర్ చిరస్మరణీయంగా ఉన్నారన్నారు. ప్రత్యేక తెలంగాణ వస్తే తప్ప సమస్యలు పరిష్కారం కావని చావుకు ఎదురెల్లి పోరాటం చేసిన యోధుడు కేసీఆర్ అన్నారు. రైతుబంధు, తెలంగాణ బాపు కేసీఆర్ నిండు నూరేళ్ళు ఆయుర్ ఆరోగ్యాలతో వర్ధిలాలన్నారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు మూల విజయ రెడ్డి బాదె అంజలి పెంట రాజేష్ పాముకుంట్ల భాస్కర్ పి.టి స్వామి గోపు అయిలయ్య యాదవ్ కుమ్మరి శ్రీనివాస్ నడిపెల్లి మురలీధర్ రావు అచ్చే వేణు చల్లా రవీందర్ రెడ్డి మెతుకు దేవరాజ్ సట్టు శ్రీనివాస్ రాకం వేణు దొమ్మెటీ వాసు ఇరుగురాళ్ల శ్రావన్ బండారి ప్రవీన్ కొడి రామకృష్ణ బచ్చాల రాములు వడ్లకొండ మహేందర్ ఆవునూరి వెంకటేష్ చింటూ యాసర్ల తిమ్మెతి ఆతరోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.







# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

- రోగం నయం చేయడమే మెడికవర్ లక్ష్యం - ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం

**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ప్రజల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం అన్నారు.

ఈ యొక్క కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోశిక మోహన్, గౌతమ్ గోవర్ధన్, నగర కార్యదర్శి కే కనకరాజులు ముఖ్య ఆదిలా హాజరైనారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) విద్యారంగ సమస్యల పరిష్కారంతోపాటు, ప్రజల ఆరోగ్య పరిస్థితులను కూడా తెలుసుకొని, ప్రజల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేసి, అనుభవజ్ఞులైన డాక్టర్ల, బృందంతో వైద్యం అందించడం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా అధునాతన పరికరాలతో బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు కూడా చేయడం జరిగిందని ఆయన అన్నారు.




ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శనిగారపు చంద్రశేఖర్, మార్కపూరి సూర్య, ఆసాల రమ, శనిగారపు తిరుమల, అబ్దుల్ కరీం, ఎజ్జ రాజయ్య, ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు ఎల్కపల్లి సురేష్, మాతంగి సాగర్, మెడికవర్ హాస్పిటల్ డాక్టర్ వంశీ ఎంబిబిఎస్, బృందం శ్రీకాంత్ ,సరస్వతి, శిరీష, స్నేహ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కరాటే రాష్ట్ర స్థాయి పోటీలలో ఖని నారాయణ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** ఆదివారం పెద్దపల్లిలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో గోదావరిఖని నారాయణ పాఠశాల విద్యార్థులు పాల్గొని పలు పతకలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఏ. రజిని ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. పతకలు సాధించిన విద్యార్థులలో కటాస్ విభాగంలో రెండవ తరగతి చదువుతున్న అనుకేష్ కాంస్య పతకం సాధించగా మూడవ తరగతి చదువుతున్న రీత్విన్ కేశ్ సిల్వర్ పతకం సాధించారని తెలియజేయడం జరిగింది. పతకలు సాధించిన విద్యార్థులను సోమవారం రోజున పాఠశాల ప్రిన్సిపల్ రజిని అభినందించారు. అదేవిధంగా పథకాలు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ నారాయణ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చదువుతోపాటుగా ఇలాంటి ఆటలు నేర్పించడం చాలా గర్వకారణం అని పాఠశాలకు మేము కృతజ్ఞతలు తెలుపుతున్నామని తల్లిదండ్రులు పందిళ్ళ రాజ్ కుమార్, రేణుక హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం సోమవారం రోజు అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఏ రజినీతో పాటుగా అకాడమిక్ డీన్ ఆంజనేయులు, ఏవో శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ లు సౌభాగ్య, రమాదేవి, కరాటే కోచ్ శ్రీనివాస్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పదవ తరగతి విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్ ప్రతిభ పురస్కారాలు



**హుజురాబాద్ ఫిబ్రవరి 17 (ది క్రైమ్ న్యూస్):** హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు వీణవంక మండలంలోని గన్ముక్కుల మోడల్ స్కూల్లో పదవతరగతి చదువుతున్నటువంటి విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్టును ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ (రిటైర్డ్ టీచర్) నిర్వహించి పాఠశాల ప్రిన్సిపాల్ మోయిస్ బేగ్ గారి చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగినది.. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తల్లి పేరున ట్రస్టు ఏర్పాటు చేసి ప్రభుత్వ సెక్టార్లలో చదివే విద్యార్థులకు పరీక్ష ప్యాడులు అందించడం, గణితము మరియు సైన్స్ సబ్జెక్టులలో టాలెంట్ టెస్టులు నిర్వహించి వారిలో దాగిన జ్ఞానాన్ని వెలికి తీయడం అభినందనీయమని తెలిపారు. ఈరోజు బాగా చదివిన విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో స్థిరపడతాడని, విద్యార్థులు చదువుల పట్ల ఆసక్తి పెంచుకోవాలని బాగా చదివి మంచి జిపిఏ తీసుకువచ్చి పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం మంచి ప్రతిభ కనబరిచిన మొదటి ఆరుగురు విద్యార్థులు పి. ప్రణీత, బి. శ్రీదేవి రెడ్డి, సిహెచ్. సిరి చందన, సిహెచ్.అభిరామ్, ఏ. వేదశ్రీ, కే.శ్రీజ లకు శంకర్ నారాయణ డిక్షనరీలు మరియు మెమొంటోళ్లు ప్రిన్సిపాల్ గారి చేతుల మీద అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సిహెచ్ స్వప్న, ఏ బాలయ్య, ఎస్ శ్రీనివాస్, ఎం సత్యసాగర్, వి సంపత్ అదే మరియు అధ్యాపకులందరూ పాల్గొన్నారు.

## కాలనిలో కేసీఆర్ జన్మదిన వేడుకలు



**వైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** కాలనిలో సోమవారం తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం కాలనీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, నాయకులు మందల కిషన్ రెడ్డి, దాసరి బాలరా జ్ కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో గోపాల్ రావు, గూడేల్లి రాంచందర్, కుమార్, సంపత్, కొత్వాల సురేష్, పాషా, అనిల్, శ్రీనివాస్, స్వరూప, రోజా, సుజాత, శంకర్ నాయక్, నాగేంద, చంద్రమొగిలి, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికుని కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి

- సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్



**భూపాలపల్లి, ఫిబ్రవరి - 17:(క్రైమ్ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో దళిత కుటుంబానికి చెందిన ఆరేపల్లి ఎల్లయ్య గత 25 సంవత్సరాలుగా సివిల్ సప్లై అమాలి కార్మికుడిగా పని చేస్తున్నాడు ఇటీవల అనారోగ్యం బాగా లేక మృతి చెందినారు ఈరోజు మూడవరోజు ఆ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించి ఆత్మకు శాంతి జరగాలని పూలువేసి నివాళులర్పించడం జరిగింది. ఎల్లయ్య సతీమణి వినోదని వారి ముగ్గురు కూతుళ్లుకు ఆధర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని అన్నారు హమాలి వృత్తినే నమ్ముకుని 25 సంవత్సరాలుగా తన కుటుంబాన్ని పోషించుకుంటున్న ఎల్లయ్య మరణం ఆ కుటుంబానికి తీరని లోటు అని పెద్దదిక్కు కోల్పోయిన కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే స్పందించి జిల్లా కలెక్టర్ స్పందించి ఆ కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియాఇవ్వాలని కోరడం జరిగింది. ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకుడు రామ్ రామచంద్ర మాదిగ, సిపిఐ ఎంఎల్ జిల్లా కమిటీ సభ్యులు ఆకునూరు జగన్, గంధం రాజశంకర్ పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్





**కూకట్ పల్లి ఫిబ్రవరి 17 (ది క్రైమ్ న్యూస్):** మౌలిక సదుపాయాల కల్పనలో రాజీలేని కృషి చేస్తున్నట్లు కూకట్ పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోనీ ఎల్లమ్మబండ మహాత్మాగాంధీ నగర్ లో పదిహేడు లక్షల రూపాయల నిధులతో మూడు గల్లీలలో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో పాండుగౌడ్, పోశెట్టిగౌడ్, నాగభూషణం, మురళి, వర్క్ఇన్స్పెక్టర్ రవికుమార్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంసీపల్లి నూతన ఎంపీడీవోగా ఎల్ గీతారెడ్డి

**శామీర్ పేట, ఫిబ్రవరి 17 (ది క్రైమ్ న్యూస్):** బీ మూడు చింతలపల్లి మండల నూతన ఎంపీడీవో గా ఎల్ గీతారెడ్డి సోమవరం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఘట్కేసర్ మండల్ లో ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వహించారు.



# సంపాదకీయం

## కులగణన సర్వేతో ప్రభుత్వం అభాసుపాలు !

ప్రధాని మోడీ బిసి కాదు..ఆయన కులం తరవాత బిసిలో చేరింది...అందుకే మోడీ బిసి అయ్యారు. అందువల్ల ముందునుంచీ ప్రధాని మోడీ బిసి కాదు...ఈ విసయాన్ని ఇటీవల సిఎం రేవంత్ రెడ్డి ప్రస్తావిస్తూ.. అసలు మోడీ బిసియే కాదని సెలవిచ్చారు. ఇప్పుడు మోడీ బిసి అయినంత మాత్రన ఒరిగేదేమీ లేదు. కానందువల్ల వచ్చే నష్టం కూడా లేదు. బిసి కులగణన సందర్భంగా జరుగుతన్న విమర్శలకు సమాధానం ఇచ్చే క్రమంలో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. నిజానికి రాజకీయాల్లో ఇలాంటి వ్యాఖ్యలే అస్థిరతకు కారణం అవుతాయి. తనకు రాజకీయల లబ్ది జరుగుతుందని భావించే సిఎం రేవం÷– ఈ వ్యాఖ్యలు చేశారు. ఇందులో సందేహం లేదు. దీనిని బిజెపి నేతలు సభజంగానే తిప్పికొట్టారు. సిఎం రేవంత్‌పైనా విరుచుకు పడ్డారు. రాహుల్ కులమేంటో చెప్పాలన్న డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజలకు మేలుచేసేవి ఎంతమాత్రం కాదు. రెచ్చొగట్టే వ్యాఖ్యలతో రాజకీయాలను కలుషితం చేయరాదు. రాజకీయ నాయకులు అసలు విషయం మరచి, పాలనను మరచి ఇలాంటి వ్యాఖ్యలతో కాలక్షేపం చేస్తూ ఉంటారు. నిజానికి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 మాసాలు అవుతోంది. ఈ కాలంలో ఎన్ని మంచి పనులు చేశామో, ఎన్ని చేయలేకపోయామో ఆత్మవిమర్శల చేసు కోవాల్సి ఉంది. అలాగే కులగణనతో జరిగే లాభం అంతకన్నా లేదు. ఎందుకంటే కులగణనతో బిసి రిజర్వేషన్లు ఇచ్చే అధికారం ప్రభుత్వానికి లేదు. అసెంబ్లీలో కులగణన సర్వే ప్రవేశ పెట్టిన ప్రభుత్వం ఓ రకంగా అభాసు పాలయ్యింది. అందుకే మరోమారు రీ సర్వేకు ఆదేశించింది. తొందరపడి సర్వే చేపట్టడం కేవలం రాహుల్‌ను సంతృప్తి పరచే రాజకీయ విన్యాసం తప్ప మరోటి కాదు. రాహుల్ ఆదేశాలను పాటించేందుకే ఉన్నానని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారు..కనుక ఈ తతంగం అంతా అందుకోసమే అని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ క్రమంలోనే తీవ్ర విమర్శలు రావడంతో కలుగణన రీసర్వే మొదలైంది. ఈనెల 28 వరకు కులగణనలో నమోదు చేసేందుకు ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం అవకాశం కల్పించింది. ప్రజలు మూడంచెల విధానంలో రెండోసారి సర్వే చేస్తోంది సర్కార్. మరోవైపు రీసర్వేపైనా వి విపక్షాలు మర్శలు గుప్పిస్తున్నాయి. చిత్తశుద్ధిలేని సర్వేలు ఎన్నిసార్లు చేసిన బూడిదలో పోసిన పన్నీరే అంటున్నాయి. తెలంగాణలో కులగణన తప్పుల తడక అంటూ విపక్షాలు, బీసీ , ఎస్సీ ఎస్టీ సంఘాల నుంచి విమర్శలు రావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రీ సర్వే చేపట్టింది. కులగణనలో వివరాలు నమోదు చేసుకోనివారంతా ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరుతున్నారు. రెండోసారి సర్వేకోసం మూడంచెల విధానాన్ని అధికారులు అమలు చేస్తున్నారు. ఆన్‌లైన్ తో పాటు ఆఫ్ లైన్‌లోనూ వివరాలు సేకరిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తుందని తెలిపారు. ఫోన్ చేసిన వారి ఇళ్లకి వెళ్లి ఎన్యుమరేటర్లు వివరాలు నమోదు చేసుకుంటున్నారు. కులగణనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏకంగా బీసీ కమిషన్ రంగంలోకి దిగింది. గతంలో నిర్వహించిన సర్వేలో మొత్తం కోటి 15లక్షల కుటుంబాలకు గాను కోటి12 లక్షల కుటుంబాలు సర్వేలో పాల్గొన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో వెల్లడించింది. కులగణనలో పాల్గనని 3లక్షల 56వేల మంది కోసం రెండోసారి సర్వేకు అవకాశం కల్పించింది. మొత్తంగా సర్వే అభాసు పాలయ్యింది. పరస్పర విమర్శలు మిగిలాయి. మోడీ కులంతో పాటు, రాహుల్ కులం గురించి కూడా విమర్శలు రావడం చూస్తున్నాం. ఇకపోతే పాలనా పగ్గాలు చేపట్టిన తరవాత కాంగ్రెస్ పెద్దలను ప్రసన్నం చేసుకోవడంలోనే రేవంత్ రెడ్డి కాలం గడిచి పోతోంది. ఢిల్లీ ప్రదక్షిణలకే సమయం సరిపోవడం లేదు. ఢిల్లీ నేతలు కూడా తరచూ తిప్పించుకునే పనిని మానడం లేదు. ఇకపోతే మంత్రులు ఎవరికి వారు యమునాతీరే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. సిఎం రేవంత్ రెడ్డి పరిస్థితి దినదినగండంగా ఉంది. స్పష్టమైన పనులు చేపట్టలేదు. పాలనలో దూకుడు కనిపించడం లేదు. అందుకే ప్రజల్లో ప్రభుత్వం పట్ల అసంతృప్తి మెల్లగా వ్యాపిస్తోంది. ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ముద్ర పాలనపై ఇంకా పడలేదు. ఎందుకంటే కాంగ్రెస్ 15 నెలల పాలనలో ఏం జరిగిందో చెప్పడానికి పెద్దగా ఏమీ లేదు. కనీసం రేషన్ కార్డుల సంస్కరణలు జరగేలదు. కిలో బియ్యం ధరలను పెంచలేదు. ఖర్చులను తగ్గించుకోవడం లేదు. రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలతో ప్రజలను ఎంతోకాలం నమ్మించలేమని కాంగ్రెస్ నేతలు తెలుసుకుంటే మంచిది. బిసి కులగణన లాంటిది హడావిడిగా అమలు చేయడం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం అభాసుపాలవుతోంది. రైతురుణ మాఫీ వల్ల లాభం కన్నా విమర్శలే ఎక్కువగా ఉన్నాయి. దాదాపు రూ.25వేల కోట్ల మేర రుణమాఫీ చేసినా ఆశించిన రాజకీయ ప్రయోజనం నెరవేరలేదు. రైతు రుణ మాఫీ చేసి కూడా విమర్శలు ఎదుర్కొంటున్నారు. రైతులు కూడా సంతృప్తిగా లేరు. రేషన్ కార్డుల పంపిణీ వ్యవహారంలో, ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు స్వీకరణలో కూడా సరైన కసరత్తు సక్రమంగా జరగలేదు. ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని నిర్మించాలనే విషయంలో కూడా నేతల్లో స్పష్టత లేదు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలంటే సాధ్యమా అన్నది ఆలోచన చేయడం లేదు. పేదలకే రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు అన్న ధృడవైఖరి కొరవడింది..మొత్తం మీద రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆశించిన మేర పనిచేయడం లేదన్న అభిప్రాయం వ్యాపిస్తోంది. ఈ వ్యతిరేక భావనను మొగ్గలోనే తొలగించని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరింత అప్రతిష్ఠపాలవుతుంది. కేంద్రంలోని కాంగ్రెస్ అధిష్టానం కూడా స్పష్టమైన నిర్ణయాలు ప్రకటించాలి. అదేపనిగా నేతలను ఢిల్లీకి పిలించుకుని కాలక్షేపం చేసే ప్రయత్నాలు మానుకోవాలి. లేకుంటు కాంగ్రెస్ మారదన్న ధృడవైరికి ప్రజలు రాగలరు.

# సంకల్ప దీప్తి.. తెలంగాణ ఘనకీర్తి



కడలిలా కమ్ముకొచ్చే కష్టాల కెరటాల్లోనే లక్ష్యాన్ని ఎలా సాధించాలో ఆయనకే తెలుసు. ఆశల రుతువులో నమ్మకాల మబ్బులను చూసుకొని బతుకును చిగురింపజేసుకొనే నిరంతర వసంతకాల అన్వేషి ఆయన.. తెలంగాణ మట్టే ఆయన జీవితం. దీన్ని మాగాణం చేయడమే ఆయన ధ్యేయం. ఈ భూమిలో ఆయన విత్తు అయ్యారు.. మొక అయ్యారు.. చెట్టు అయ్యారు.. మహా వృక్షమై ఎదిగి వచ్చారు. నెర్రెలు వారిన నేల గొంతులు తడిపారు. పల్లమెరిగిన గోదావరి అడుగు మరల్చి తన భూమితల్లిని మాగాణం చేశారు. స్వరాష్ట్రంలో జలసిరులతో.. భూమితల్లి పచ్చని పట్టుచీర కట్టుకొని గజ్జె కట్టి ఆడిన సవ్వడులు విని ఏనాడో అన్నింటినీ వదిలి వెళ్లిన అన్నదాతలు.. తమ మట్టి కోసం మళ్లీ దండుకట్టి తిరిగి వచ్చారు. వారి అడుగులకు కేసీఆర్ ముందడుగై నడిచారు. బంగారు తెలంగాణ వైపు ప్రస్థానం సాగించారు. ఆరు దశాబ్దాల తెలంగాణ దాస్యాన్ని విముక్తం చేశారు. బీడు భూమి ఎండిన కాలం మీద సగర్వంగా ఎగిరిన జెండా అతడు. కాళేశ్వరం ప్రాజెక్టు శిఖరం పైనుంచి 'నేనురా తెలంగాణ నిగళాలు తెగద్రొబ్బి ఆకాశమంత ఎత్తార్చినాను' అని ఎలుగెత్తి నినదించిన వీరుడు.. కల్వకుంట్ల చంద్రశేఖరరావు. ఏడు వసంతాల నిండు జీవితంతో సప్తతి మహోత్సవాన్ని జరుపుకొంటున్న నాయకుడు కేసీఆర్. శత్రువుకు కూడా శుభం కలుగాలని కోరుకోగల స్థితప్రజ్ఞత కలిగిన నాయకుడు కేసీఆర్. ఆయన నడక, నడవడిక ఒక స్ఫూర్తి. ఆయన కార్యదక్షత ఒక మార్గదర్శకత్వం. నేటి దేశ రాజకీయాల్లో కేసీఆర్ వంటి నేత లేరనడంలో సందేహం లేదు. ఆశలు కోల్పోయి, అన్ని రకాలా ఆగమైపోయి, అనేక ఇబ్బందుల పాలై, వలసలు, రైతుల ఆత్మహత్యలతో తెలంగాణ పడిన ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఈ నేపథ్యంలో గుండె దిటవు చేసుకొని, గుప్పెడు మందిని వెంటపెట్టుకొని కాలికి బలపం కట్టుకొని అడుగు ముందుకు వేసిన నేత కేసీఆర్. తెలంగాణ అంతటా పక్షిలాగా తిరిగారు. ప్రజలను జాగృతం చేశారు. ప్రతీ రాజకీయ పార్టీ తలుపు తట్టారు. తెలంగాణ అనివార్యతను తెలియజేసి అనేక పార్టీల మద్దతు కూడగట్టారు. సైలెన్స్ ఈజ్ మోర్ వయలెన్స్ అన్న మాట కేసీఆర్ విషయంలో నిజమవుతుందనే చెప్పాలి. కేసీఆర్ రాజకీయ వ్యూహం, ఎత్తుగడలు చాలామందికి అర్థం కావు. ఫిడెల్ కాస్ట్రో మీద అమెరికా సుమారు 600 సార్లు హత్యాయత్నం చేసిందని వార్తలు విన్నాం. కానీ, కేసీఆర్‌పై తెలంగాణలోని తెలంగాణ వ్యతిరేకులు, తెలంగాణేతరులు ప్రతిరోజూ, ప్రతిక్షణం కుట్రలు చేస్తూనే ఉన్నారు.. ఉంటారు. ఉమ్మడి ఏపీ అసెంబ్లీలో తెలంగాణ పదాన్ని ఉచ్చరించడాన్నే నిషేధించిన దురవస్థ నుంచి పార్టీ పెట్టిన మొదటి సంవత్సరం నుంచే తెలంగాణ పదం ఉచ్చరించకుండా రాజకీయమే చేయలేని పరిస్థితికి ఉమ్మడి ఆంధ్ర రాజకీయ యవనికను కేసీఆర్ మార్చేశారు. అనుకూలంగానో.. వ్యతిరేకంగానో ప్రతి నాయకుడూ తెలంగాణ గురించి మాట్లాడాల్సిన పరిస్థితిని తీసుకువచ్చింది ముమ్మాటికీ కేసీఆరే. తెలంగాణ సాధించి, అధికారంలోకి వచ్చిన తర్వాత కచ్చితమైన లక్ష్యాలు పెట్టుకొని పనిచేశారు. తెలంగాణ సోయితో నీటి పారుదల ప్రాజెక్టులను రీ డిజైన్, రీ ఇంజినీరింగ్ చేశారు. ప్రాజెక్టులకు అనుసంధానంగా చెరువుల పునరుద్ధరణ చేశారు. నీటిపారుదల శాఖను సరికొత్తగా రూపాంతరం చేశారు. రైతాంగానికి ధైర్యం కల్పించారు. తెలంగాణ తనను తాను పాలించుకుంటుందని కలలో కూడా అనుకోలేదు. కానీ, తెలంగాణ ప్రజల పక్షాన కేసీఆరే ఆ కలను కన్నాడు.. సాకారం చేశాడు. యాసంగిలో కోటి మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని తెలంగాణలో ఏ రైతూ ఊహించలేదు. కానీ.. కేసీఆర్ ప్రతి రైతు చేతా సాధించి చూపించారు. సముద్ర మట్టానికి 690 అడుగుల పైపైకి గోదారమ్మ ఉబికి వస్తుందని పరాచికానికి కూడా ఎవరూ మాట్లాడుకోలేదు. కానీ, అంతెత్తున ఏ నదీ లేని చోట 50 టీఎంసీల సామర్థ్యంతో మల్లన్నసాగర్ కట్టి గోదారమ్మను ఎగువకు పరుగులు పెట్టించి.. ఇప్పుడు రాజధానికి నీళ్లివ్వడానికీ ఆధారపడేలా చేశారు. 11 ఏండ్ల క్రితం తెలంగాణది దుర్భర పరిస్థితి. అనేక అనుమానాలు, అవమానాలు.. అందరి అంచనాలను తలకిందులు చేస్తూ తెలంగాణను శిఖరస్థాయిలో నిలిపారు కేసీఆర్. ఇవాళ కేసీఆర్ అధికారంలో లేని లోటు ప్రత్యక్షంగా కనిపిస్తున్నది. తెలంగాణ అంటేనే కేసీఆర్. కేసీఆర్ అంటేనే తెలంగాణ. ఇది సత్యం. సప్తవసంతాల తెలంగాణ స్వాప్నికుడికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

## పోలీసులకు లిఖితపూర్వక వివరణ ఇచ్చిన పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్ : ఫామ్‌హౌస్‌కు సంబంధించి వివరాలు ఇవ్వాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. దీంతో న్యాయవాదితో కలిసి వచ్చిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి మొయినాబాద్ పోలీసులకు సోమవారం లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చారు. కోడి పందాలు ఆడించిన ఫామ్ హౌస్ తనదేనని 2023 వర్రా రమేష్ కుమార్ రెడ్డికి లీజ్‌కు ఇచ్చినట్లు పోచంపల్లి పేర్కొన్నారు. రమేష్ కుమార్‌తో పాటు మరొకరి కూడా లీజ్‌కు ఇచ్చినట్లు వెల్లడించారు. లీజ్ పత్రాలను కూడా పోలీసులకు అందజేశారు పోచంపల్లి. లీజ్‌కు ఇచ్చిన భూమిని ఏపీకి చెందిన వ్యాపారి భూపతి రాజు శివ కుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ తీసుకున్నట్లు లేఖలో పేర్కొన్నారు. కోడి పందాలకు తనకు ఎలాంటి సంబంధం లేదని పోలీసులకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి వివరణ ఇచ్చారు. కాగా.. భూపతిరాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ అనే వ్యక్తి అదే ఫామ్‌హౌస్‌లో రెండు మూడు సార్లు పెద్దఎత్తున కోడిపందాలు, క్యాసినోలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇటీవల మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో మరోసారి కోడిపందాలు నిర్వహించాడు గబ్బర్ సింగ్. సంక్రాంతి పండగ తర్వాత మిగిలిన కోళ్లను ఫామ్‌హౌస్‌కు తీసుకువచ్చి కోడిపందేలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇందులో చాలామంది బిజినెస్‌మెన్స్, రియల్‌ఎస్టేట్ వ్యాపారులు కోడిపందాలకు హాజరయ్యారు. దీనిపై పక్కా సమాచారంతో ఎస్వోటీ పోలీసులు ఫామ్‌హౌస్‌పై దాడులు చేశారు. అయితే అప్పటికే పలువురు తప్పించుకోగా.. కొంతమందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కోళ్ల పందాలు నిర్వహిస్తున్న భూపతి రాజు శివకుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ దాడిలో మొత్తం 64 మందిని అరెస్టు చేశారు. పందాలకు వినియోగిస్తున్న రూ.30 లక్షల నగదు, 55 లగ్జరీ కార్లు, పందాల కోసం ఉపయోగించే 86 కోళ్లు, కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో 10 మంది తెలంగాణకు చెందిన వారు కాగా.. మిగిలిన వారు అంతా ఏపీ వాసులే. ఈ వ్యవహారంపై మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో గేమింగ్ చట్టం, జంతువులపై క్రూరత్వం నిరోధక చట్టం కింద కేసు నమోదు అయ్యాయి. అయితే ఈ ఫామ్‌హౌస్ యజమానిగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ ఉండటంతో ఆయనకు నోటీసులు నోలీసులు ఇవ్వగా, పోచంపల్లి శ్రీనివాస్ ఈ మేరకు వివరణ ఇచ్చారు.

## హార్వర్డ్ వర్సిటీ ర్యాపిడి- ఫైర్ ఇంటర్వ్యూ

### అసక్తికరంగా సమాధానం ఇచ్చిన నీతా అంబానీ

న్యూఢిల్లీ : రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ నీతా అంబానీ ర్యాపిడ్ ఫైర్‌లో అడిగిన ఓ ప్రశ్నకు ఆసక్తికర సమాధానం ఇచ్చారు. ఆమె ఇచ్చిన రిప్లైతో వీక్షకులు చిరునవ్వులు చిందించారు. వారాంతంలో నీతా అంబానీ హార్వర్డ్ ఇండియన్ కాన్ఫరెన్స్ 2025లో పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన ర్యాపిడ్ ఫైర్ ఇంటర్వ్యూలో కొన్ని ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ప్రధాని మోద, ముకేశ్ అంబానీ వీరిలో మీకు ఎవరు గొప్ప అని అడగ్గా.. 'ప్రధాని నరేంద్రమోదీతో దేశానికి చాలా మంచి జరుగుతోంది. నా భర్త ముకేశ్ అంబానీతో మా ఇంటికి మంచి జరుగుతోంది' అని జవాబిచ్చారు. ఆమె ఇచ్చిన సమాధానంతో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నవారంతా చిరునవ్వులు చిందించారు. తెలివైన సమాధానం ఇచ్చారంటూ చప్పట్లతో అభినందించారు. అమెరికాలోని హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ఈనెల 15, 16 తేదీల్లో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక వార్షిక భారత సదస్సులో నీతా అంబానీ కీలకోపన్యాసం చేశారు. భారత వాణిజ్యం, విధానాలు, సంస్కృతి వంటి అంశాలపై మాట్లాడారు. ఆధునిక ప్రపంచంలో భారత కళలు, సంస్కృతిలోని వివిధ కోణాలు.. అవి పోషించే గణనీయమైన పాత్రపై చర్చించారు.ఈ సందర్భంగా నీతాకు అమెరికాలో అరుదైన గౌరవం లభించింది. దాతృత్వ, సామాజిక సేవా కార్యక్రమాలతో గ్లోబల్ ఛేంజ్ మేకర్‌గా నీతా అంబానీ నిలుస్తున్నారని మసాచుసెట్స్ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇందుకు గాను బోస్టన్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రతిష్ఠాత్మకమైన గవర్నర్ ప్రశంసాపత్రాన్ని నీతా అంబానీకి ఆ రాష్ట్ర గవర్నర్ మౌరా హీలీ అందజేశారు.

## కుటుంబ కలహాలతో నిండుప్రాణం బలి


### భార్య, పిల్లలను చూడటానికి వెళ్తే... నిప్పటించిన అత్తారింటివారు

### చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కొత్తగూడెం : కుటుంబ కలహాలు నిండు ప్రాణాన్ని బలి తీసుకున్నాయి. దంపతుల మధ్య కలహాలు రావడంతో భార్య అలిగి పుట్టింటికి వెళ్లింది. తర్వాత భర్త.. అత్తగారింటికి వెళ్లి భార్య పిల్లలను చూద్దామనుకుంటే.. అత్తింటి వారు అతడిని అడ్డుకున్నారు. అంతేనా.. ఇంటి అల్లుడన్న విషయం మరచి అతడిపై అత్తామామ, బామ్మర్దులు ఏకంగా పెట్రోల్ పోసి నిప్పంటించి, ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకున్నారు. ఒళ్లంతా మంటలు రేగడంతో అతడు సమీపంలోని నీటి తొట్టిలో పడిపోయాడు. ఇరుగు పొరుగు గమనించి ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. ఈ దారుణ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లిలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం రామచంద్రునిపేటకు చెందిన ఎజ్జు వెంకటేశ్వర్లు, అనురాధ దంపతుల కుమార్తె కావ్య. ఆమెను మూడేండ్ల క్రితం పాల్వంచ మండలం దంతలబోరు గ్రామానికి చెందిన బల్లెం గౌతమ్ (24) ప్రేమ వివాహం చేసుకున్నాడు. గౌతమ్ ఎలక్ట్రిషన్ పనిచేస్తూ సుజాతనగర్‌లో నివాసం కాపురం పెట్టి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. వారికి ఇద్దరు ఆడ పిల్లలు. అయితే 5 నెలల క్రితం భార్యాభర్తలు గొడవ పడటంతో కావ్య అలిగి పుట్టింటికి వెళ్లింది. అయితే అల్లుడు గౌతమ్‌ను అత్త మామ, బామ్మర్దులు ఇంట్లోనికి అనుమతించలేదు. దీంతో వారి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ క్రమంలో వారు గౌతమ్‌పై పెట్రోల్ పోసి నిప్పంటించి ఇంట్లోకెళ్లి తలుపులు వేసుకున్నారు. మంటలకు తాళలేక గౌతమ్ కేకలు వేస్తూ పక్కనే ఉన్న నీటితొట్టిలో పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన అతడిని అతడిని ఇరుగు పొరుగు ఖమ్మం హాస్పిటల్‌కి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కుటుంబ సభ్యులు అక్కడ నుంచి వరంగల్ ఎంజీఎంకి తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ గౌతమ్ మృతి చెందాడు. మృతుడి తండ్రి బల్లెం వెంకటేశ్వర్లు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## మనమంతా బంధువులమే.. మనుషులంతా ఒకే కుటుంబానికి చెందిన వాళ్లే!

ఈ విశాల విశ్వం దేవుడి సృష్టి. ఆ దేవుడి చేతిలోనే మనిషి జీవన్మరణాలు ఉన్నాయి. ఆయురారోగ్యాలైనా, సౌభాగ్య దౌర్భాగ్యాలైనా అన్నీ దైవం హస్తగతమై ఉన్నాయి. ఒక్కడైన దేవుడిని ఆరాధించడానికే మనిషి పుట్టాడు. దేవుడి ప్రవక్తలంతా ఇదే బోధించారు. ఈ భావన మనుషుల మధ్య విభేదాలను, వైషమ్యాలను తొలగిస్తుంది. మనుషులందరినీ ఒక్కటి చేస్తుంది. దైవానికి దాస్యం చేయాలన్న స్పృహ వల్ల సేవకుడు యజమాని, పాలకుడు పాలితుడు, కూలివాడు యజమాని, నల్లవాడు తెల్లవాడు, అధికుడు అల్పుడు అంతా కలిసి ఒకే పంక్తిన దైవారాధనలో నిలబడతారు. మానవాళి అంతా ఒకే ప్రాణి ద్వారా ఉనికిలోకి వచ్చిందని ఖురాన్ అనేక పర్యాయాలు నొక్కి చెప్పింది. 'మానవులారా, మీ ప్రభువునకు భయపడండి. ఆయన మిమ్మల్ని ఒకే ప్రాణి నుంచి పుట్టించాడు. అదే ప్రాణి నుంచి దాని జతను సృష్టించాడు. ఇంకా ఆ జంటద్వారా ఎంతోమంది పురుషులను, స్త్రీలను అవనిలో వ్యాపింపచేశాడు. ఏ దేవుని పేరు చెప్పుకొని మీరు పరస్పరం మీ మీ హక్కులను కోరుకుంటారో ఆ దేవునికి భయపడండి' (దివ్య ఖురాన్ 4:1). ఈ విధంగా ఇస్లామ్ మనుషులంతా ఒకే కుటుంబానికి చెందిన వాళ్లనీ, మనమంతా సోదర సమానులనీ చెబుతుంది. అందుకే మనమంతా బంధువుల్లా మెలుగుదాం.



ఆధ్యాత్మికం

# ప్రతి విద్యార్థి హాజరు ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా నమోదు చేయాలి

## • జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి హాజరు ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా కట్టుదిట్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలో బాలికల హాజరు శాతం, మధ్యాహ్నం భోజన పథకం అమలు, విద్యార్థినులకు అందుతున్న విద్య బోధన తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు, పనిచేసే ఉపాధ్యాయుల హాజరు ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా నమోదు చేయాలని, హాజరు వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో మధ్యాహ్నా భోజన పథకానికి సంబంధించి బిల్లులు త్వరగా జనరేట్ చేసి చెల్లింపులు జరిపేందుకు కూడా ఎఫ్.ఆర్.ఎస్ హాజరు పరిగణలోకి తీసుకునే అవకాశం ఉందని కలెక్టర్



తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందాలని, ప్రతి విద్యార్థిని పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పాఠ్యాంశాలు విద్యార్థినులకు అర్థమయ్యే విధంగా బోధన జరగాలని అన్నారు. 10వ తరగతి పాఠశాల విద్యార్థినిలు మంచి మార్కులతో ప్రత్యేక తరగతులు నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, ఎంఈఓ సురేందర్, ప్రధానోపాధ్యాయురాలు అరుణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై పోరాడే శేఖర్ రావుకే మా మద్దతు

## - ప్రవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి17(ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలోని బడ్జెట్ పాఠశాలల సమస్యలపై, ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడే పట్టభద్రుల ఎమ్మెల్సీ యాదగిరి శేఖర్ రావుకి తాము మద్దతు ఇస్తున్నట్లు కరీంనగర్ ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు తెలిపారు. కరీంనగర్లో వారు విలేకరుల తో మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాలల యజమానులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో యాదగిరి శేఖర్ రావు ను బలపరుస్తున్నామని అన్నారు. గత 25 సంవత్సరాలుగా ప్రైవేటు పాఠశాలల సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన కృషి మేము మరువలేనిదని,అంతేకాకుండా మా పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల ప్రయోజనం కోసం కూడా ఆయన పోరాటం చేశారని అన్నారు. కరోనా విపత్కర సమయంలో ప్రతి పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడికి 25 కిలోల బియ్యం రెండు వేల రూపాయలను ప్రభుత్వం నుండి ఇప్పించిన ఘనత శేఖర్ రావుదేనని, ప్రవేట్ పాఠశాలల సంరక్షణ చట్టం, ఉపాధ్యాయుల కోసం హెల్త్ కార్డు, ఇన్సూరెన్స్ ఇప్పించడం కోసం గత కొంతకాలంగా ప్రభుత్వంతో పోరాటం చేస్తున్నారని అన్నారు. తమ సమస్యలపై పోరాడే వ్యక్తి కోసం తాము స్వచ్ఛందంగా ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్నామని అన్నారు. 272 మండలాల్లో ఆయన పర్యటించి నిరుద్యోగ ఉపాధ్యాయుల సమస్యలపై పట్టబద్రుల సమస్యలపై ఎన్నో సమావేశాలు నిర్వహించి పరిష్కారం కోసం కృషి చేశారని అన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో ( 77 ) ఫిర్యాదుల స్వీకరించిన కలెక్టర్

## • మేడ్చెల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**శామీర్ పేట, ఫిబ్రవరి 17 (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ( 77 ) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.





# శ్రీనివాస రామానుజన్ ఒలంపియాడ్లలో భగవతి విద్యార్థుల ప్రతిభ...





**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి17(ది క్రైమ్ న్యూస్):** శ్రీనివాస రామానుజన్ మ్యాథ్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్, వారి ఆధ్వర్యంలో గత నెలలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన మ్యాథ్స్ ఒలంపియాడ్లో స్థానిక భగవతి పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబర్చారు. పాఠశాల మొత్తంలో తరగతుల వారిగా ప్రకటించిన ర్యాంకులలో వివిధ తరగతులకు చెందిన 6 మంది విద్యార్థులు ప్రతిభ కనబరచారని పాఠశాలల చైర్మెన్ బి. రమణరావు తెలిపారు. పాఠశాలలో 8వ తరగతికి చెందిన ఎన్. సుశీల్ కుమార్ రాష్ట్రస్థాయి 4వ ర్యాంక్, 4వతరగతికి చెందిన మోక్షజ్ఞ జిల్లాస్థాయిలో 3వ ర్యాంక్ మరియు సన్విత, రవిచంద్ర, ఆరాధ్యరెడ్డి మరియు సహస్రరెడ్డి జిల్లాస్థాయి కన్సోలేషన్ బహుమతులను సాధించారని తెలిపారు. ఇట్టి బహుమతులను శనివారం రోజున హనుమకొండ కాకతీయ యూనివర్సిటిలో నిర్వహించిన కార్యక్రమంలో ఇట్టి బహుమతులను విద్యార్థులకు ప్రధానం చేశారని రమణరావు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలల చైర్మెన్ బి. రమణరావు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం రమణరావు మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్నటువంటి సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు, పోటీతత్వాన్ని పెంపొందించడానికి ఇలాంటి ఒలంపియాడ్ పరీక్షలు ఎంతగానో ఉపయోగ పడతాయని తెలిపారు. తమ విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా రాణిస్తున్నారని ఇందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు.

# వేసవిలో నీటి కొరత రాకుండా ప్రత్యేక చర్యలు

## • జిల్లా అదనపు కలెక్టర్ అరుణ శ్రీ

**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** ఈ వేసవి కాలంలో నీటి కొరతకు సంబందించి ఎలాంటి ఫిర్యాదు రాకుండా మరింత మెరుగ్గా సేవలందించాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదేశించారు. సోమవారం వార్డు అధికారులు , నీటి సరఫరా విభాగం అధికారులు , సిబ్బందితో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సుమారు కోటి రూపాయల అంచనా వ్యయంతో వేసవి కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్న నేపథ్యంలో నీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని అన్నారు. ప్రతి ఇంటికీ పైప్ లైన్ ద్వారా తగినంత నీటి సరఫరా జరగాలని అన్నారు. నీటి సరఫరా పైప్ లైన్లలో లీకేజీలను యుద్ద ప్రాతిపాదికన అరికట్టాలని అన్నారు. పైప్ లైన్ల అవసరం ఉన్న ప్రాంతాలను గుర్తించి జాబితా తయారు చేసి సమర్పిస్తే తదనుగుణంగా చర్యలు తీసుకోవడం జరిగుతుందని అన్నారు. నీటి సరఫరాలో ఏ సమస్య వచ్చినా పై అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. నల్లా బిల్లుల బకాయలు పెద్ద మొత్తంలో పేరుకుపోయిన నేపథ్యంలో లైన్ మెన్లు , బిల్ కలెక్టర్ లు వార్డు అధికారులు సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టి రోజువారీ లక్ష్యం ప్రకారం తప్పనిసరిగా వసూలు చేయాలని అన్నారు. వినియోగదారులు కూడా ఇంటి ముందుకు వచ్చే బిల్ కలెక్టర్ కు లేదా నగర పాలక సంస్థ కార్యాలయంలోని కౌంటర్ లో నల్లా బిల్లులు చెల్లించి సహకరించాలని కోరారు. బిల్లులు చెల్లించని వారి నల్లా కనెక్షన్ తొలగించడం జరుగుతుందని అన్నారు.



నూరు శాతం మెరుగైన నీటి సరఫరా అందించడంతో పాటు నూరు శాతం నల్లా బిల్లుల బకాయలు కూడా వసూలు చేసేందుకు వార్డు అధికారులు , నీటి సరఫరా విభాగం ఇంజనీరింగ్ అధికారులు , సిబ్బంది సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, డి ఇ ఇ హన్మంతు నాయక్, శాంతి స్వరూప్, షాభాజ్, జమీల్ , ఎ ఇ లు తేజస్విని, మీర్, టెక్నికల్ ఆఫీసర్ సౌమ్య, సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యాలను ఏర్పరచుకొని ఆ దిశగా మార్గాన్ని ఎంచుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

## - మేడ్చెల్ జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తా తెలిపారు

**శామీర్ పేట, ఫీబ్రవరి 17 (ది క్రైమ్ న్యూస్):** శామీర్ పేటలో నిర్వహిస్తున్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ, పిజి మహిళా కాలేజీ జగద్గిరిగుట్ట. సోమవారం మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తా తనిఖీ చేసారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ విద్యార్థులు తమకంటు లక్ష్యాలను ఏర్పరచుకొని ఆ దిశగా మార్గలను ఎంచుకొని లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు.అదనపు కలెక్టరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజీని తనిఖీ చేసారు. విద్యార్థులు చేసిన పరిశోధనలను అదనపు కలెక్టరు పరిశీలించారు. కాలేజీలో మౌళిక వసతులు సరిగా ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సరిపడా కంప్యూటర్లు,



ల్యాప్ టాప్ లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మెను ప్రకారం భోజనం అందుతుందా అని అడిగి తెలుసుకున్నారు. మెను చార్ట్, కాలేజీలోని వంట శాల, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి వినోద్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ ఇష్రత్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**ముత్తారం.ఫిబ్రవరి.17.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలో పలు గ్రామాలలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కోసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి, మాజీ ఎంపీపీలు జక్కుల ముత్తయ్య, అత్తే చంద్రమౌళి, మాజీ ప్యాక్స్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్రావు, మాజీ సర్పంచ్ నూనె కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కెసిఆర్ జన్మదినం సందర్భంగా ఆయుష్ హోమాన్ని నిర్వహించిన మాజీ మంత్రి కొప్పుల





**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** ఉద్యమ నేత తెలంగాణ ప్రదాత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా గోదావరిఖని శ్రీ శ్రీ శ్రీ జయదుర్గ అమ్మవారి ఆలయంలో రామానంద భారతి మహా స్వామి, శ్రీరాంభట్ల శివ శర్మ సమక్షంలో 25 మంది ఋత్వికులతో ఆయుష్మ హోమాన్ని నిర్వహించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ నేత తెలంగాణ ప్రదాత గౌరవ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు నిండు నూరేళ్ళ జీవించాలని, తిరిగి మళ్ళీ తెలంగాణ ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించాలని కాంక్షిస్తూ 25 మంది ఋత్వికులతో ఆయుష్య హోమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర రాక పూర్వం ఈ ప్రాంతం వెనుకబడిన ప్రాంతం, నీళ్ళు, నిధులు, కావలసిన వనరులు ఉండి నిర్లక్ష్యానికి గురైన ప్రాంతం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ కు అన్యాయం జరిగిందని, కెసిఆర్ మా తెలంగాణ ప్రాంతం మాకే కావలే అని తెలంగాణ ఉద్యమాన్ని చేపట్టి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ ను సహకారం అందించిన నాయకుడు కెసిఆర్ సాధించిన రాష్ట్రంలో ప్రజలకు ఎలాంటి అవసరాలు ఉన్నాయి, ఉమ్మడి రాష్ట్రంలో 60 సంవత్సరాలు ఎలాంటి అభివృద్ధి లేకుండా నిర్లక్ష్యానికి గురైందో వాటిని తెలుసుకుని ప్రజలకు అందించిన నాయకుడే కెసిఆర్. నాడు నీళ్ళు ఉండి నీళ్ళు లేని పరిస్థితి, రైతులు ఆకలి చావులు ఆత్మహత్యలతో తల్లడిల్లిన ప్రాంతాన్ని , కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక సస్యశ్యామలం చేసి, 24 గంటల కరెంటు, వైద్యం, విద్య, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి చేసి చూపించింది కెసిఆర్ అని గుర్తు చేశారు. అలాంటి నాయకులు నిండు నూరేళ్ళు జీవించాలని, తిరిగి మళ్ళీ తెలంగాణ ముఖ్యమంత్రి గా రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించాలని కాంక్షిస్తూ, దేవదేవి దుర్గా మాత సన్నిధిలో ఆయుష్య హోమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం కెసిఆర్ కి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పెంట రాజేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సాధకులు, సంక్షేమ ఫలాలు ప్రదాత కెసిఆర్

## • టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్మూర్తి



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, టిఆర్ఎస్ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు కే. చంద్రశేఖర రావు 71వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సాయంత్రం టీబీజీకేఎస్ రామగుండం రెండవ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధకుడు, అభివృద్ధి ప్రదాత కెసిఆర్ అంటూ కొనియాడారు. 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల కల సాకారం చేయడానికి పదవులను తృణపాయంగా భావించి, తెలంగాణ ఉద్యమాన్ని 2001వ సంవత్సరం మంచి 2014 వరకు 13 సంవత్సరాల పాటు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి ఉద్యమ ఉధృతిని కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగించడం వల్లనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. సాధించిన తెలంగాణ దేశంలోనే అద్భుతమైన ప్రగతి సాధించిన రాష్ట్రంగా నిలబెట్టిన చరిత్ర కెసిఆర్ దే నని, రాష్ట్రం ఏర్పడక ముందు నిరంతర విద్యుత్ కోతలు, పంటలకు నీటి కొరత, తాగునీటి కొరత ఇలా ఫలు సమస్యలతో ప్రజల ఇబ్బంది పడుతున్న పరిస్థితుల్లో సమస్యలన్నిటిని రెండు సంవత్సరాల్లోనే పరిష్కరించిన ఘనత ఆయనదేనన్నారు. అంతేకాకుండా పారిశ్రామికంగా, ఐటి పరంగా పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడం, వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు ఏర్పాటు, జిల్లా ఆసు త్రులను కార్పొరేట్ ఆసుపత్రులుగా తీర్చిదిద్దారని, ప్రతి ఒక్కరికి అందేలా సంక్షేమ ఫలాలను అమలు చేసిన చరిత్ర కెసిఆర్ దేనని కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర నాయకులు భేతి చంద్రయ్య, సురేందర్, మల్లేశ్వరరావు, అనిల్ రెడ్డి, దాసరి శ్రీనివాస్, శశాంక్, లింగారెడ్డి, తోట కొమురయ్య, రాములు, నరేష్, కమలాకర్, రమేష్, రత్నాకర్ రెడ్డి, రాజు, తిరుపతి, రవి, రాజేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలకు జే ఎన్ టి యు అటానమస్ హోదా

## • విద్యార్థుల మధ్య ఘనంగా ఉత్సవాలు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి పట్టణంలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల కు జవహార్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (జేఎన్టీయూ ) వారిచే అటానమస్ హోదా లభించింది. కళాశాలకు ఐదు సంవత్సరాలకు అటానమస్ హోదా కల్పిస్తూ లెటర్ పొందడం జరిగింది. ఈ అటానమస్ స్టేటస్ పొందినందుకు గాను సోమవారం కళాశాలలో అటానమస్ హోదాకు సంబంధించిన లెటర్‌ను ఆవిష్కరించి, విద్యార్థుల మధ్య ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్ మాట్లాడుతూ పెద్దపల్లి మరియు మంచిర్యాల జిల్లా ప్రజలకు నాణ్యమైన ఇంజనీరింగ్ విద్య అందించాలనే లక్ష్యంతో 2008లో ఈ ఇంజనీరింగ్ కళాశాలను కళాశాల వ్యవస్థాపక చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి స్థాపించి, కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి కార్యచరణలో ఎందరో మంది విద్యార్థులను తయారు చేయడం జరిగిందని, స్థాపించిన నాటి నుండి, అంచెలంచెలుగా ఎదుగుతూ అత్యున్నత ప్రమాణాలను పాటించి న్యాక్ బి ++ గ్రేడ్ సాధించామని, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ యు జి సి అటానమస్ హోదా పొందడం కాకుండా జెఎన్టియుహెచ్ కూడా అటానమస్ హోదా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ఇది గర్వించదగిన విషయం అని అన్నారు. ఈ గుర్తింపును సాధించేందుకు కృషి చేసిన కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మరియు సహకరించిన తల్లిదండ్రులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కార్పొరేట్ కళాశాలలకు సమానమైన విద్యను ఈ కళాశాలలో పొందే అవకాశం కల్పించడమే మా ప్రధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల పెద్దపల్లి జిల్లాలో అటానమస్ హోదా పొందిన తొలి కళాశాల కావడం గర్వించదగిన విషయమని పేర్కొన్నారు. అత్యున్నత విలువలతో విద్యార్థులకు సమగ్ర విద్యను అందించి, వారిని మెరుగైన భవిష్యత్తుకు సిద్ధం చేయడమే తమ కళాశాల ముఖ్య లక్ష్యమని డా. అశోక్ కుమార్ వుట్ల తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మణి గణేష్, అకాడమిక్ డైరెక్టర్ అశోక్ కుమార్, ఏఓ సురేష్, చొప్పరి వంశీ, రాజీ రెడ్డి, విభాగాధి పతులు డాక్టర్ నటరాజన్ డాక్టర్ ఆరి ఫరాఫత్ ప్రభాకర్ స్వాతి డాక్టర్ అంబికా డాక్టర్ రామ్మోహన్, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సేవలాల్ మహా రాజ్ జయంతి

## - ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి





**ధర్మపురి, ఫిబ్రవరి 17, (ది క్రైమ్ న్యూస్):** గిరిజనుల ఆరాధ్య దైవం సేవలాల్ మహా రాజ్ జయంతి సందర్భంగా సోమవారం ధర్మపురి మండలం నక్కలపేట గ్రామంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం సేవలాల్ మహా రాజ్ ని దర్శించుకొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గిరిజనుల ఆరాధ్య దైవం సేవలాల్ మహా రాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని, సేవలాల్ మహా రాజ్ దేవాలయ నిర్మాణానికి సహకారం కావాలని కోరడం జరిగిందని, తప్పకుండా వారి దేవాలయ నిర్మాణంలో సహకారం అందిస్తామని లక్ష్మణ్ కుమార్ తెలిపారు. సేవలాల్ కరుణ కటాక్షాలు, ఆశీర్వాదాలు మన ప్రాంత ప్రజల పైన ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కులగణన సర్వే చేసుకోని వారికి మరోఅవకాశం..

## - మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్

**జమ్మికుంట ఫిబ్రవరి 17 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో సోషియో ఎకనామిక్, ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్, పొలిటికల్ అండ్ కాస్ట్ సర్వే(ఎస్ ఈ ఈ ఈ పి సి) కులగణన సర్వే చేయించుకొని వారికి రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం అందిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎస్ ఈ ఈ ఈ పి సి సర్వే జరిగినప్పుడుఅందుబాటులోలేనివారికిసర్వేచేసుకొనెందుకురాష్ట్రప్రభుత్వం మరోఅవకాశం అందించిందని అన్నారు. దీనికి గాను టోల్ ఫ్రీ నెం. 8712037400 కు కాల్ చేసి మీయొక్క చిరునామా తెలిపినచో సంబంధిత అధికారిని పంపించి సర్వే నిర్వహిస్తామని కమిషనర్ మొహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ అవకాశం ఈ నెల 26 వరకు ఉంటుందని మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని ఆయన తెలిపారు.

# పన్నుల వసూళ్లలో రాష్ట్ర స్థాయి మొదటి స్థానంలో జమ్మికుంట మున్సిపాలిటీని నిలుపుదాం..



**జమ్మికుంట ఫిబ్రవరి 17 (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలో మున్సిపాలిటీల ఆస్తి పన్నులలో రాష్ట్ర స్థాయిలో మొదటి వరుస సాధించి, నిలకడగా మొదటి స్థానాన్ని ఉంచేందుకు సహకరిస్తున్న ప్రజా ప్రతినిధులకు, పాత్రికేయ మిత్రులకు, మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు మున్సిపల్ కమిషనర్ ముహమ్మద్ అయాజ్ ధన్యవాదాలు తెలిపారు. సోమవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో ఆస్తి పన్ను వసూళ్లలో స్వయంగా మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మొహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెందిన పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో ముందు వరుస స్థానాన్ని నిలకడ ఉంచుతున్నామని ఆయన అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీలో ఇంకా పన్నులు చెల్లించె వారు ఉన్నారని ఈ నెల చివరి వరకు పూర్తిస్థాయిలో పన్నుల వసూళ్లు చేయాలని కమిషనర్ ఆయాజ్ అన్నారు. డిమాండ్ 315.50 లక్షలు, వసులు 258.70 లక్షలు , 82% ఈరోజు వరకు వసులు ఆయనవి. మార్చ్ నెల చివరి వరకు వంద శాతం వసులు చేయాలని తెలిపారు. పన్నుల వసూళ్లకు సహకరిస్తున్న తాజా మాజీ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పాలక వర్గానికి, మున్సిపల్ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, రెవెన్యూ ఇన్ స్పెక్టర్, భాస్కర్, వార్డు ఆఫీసర్లు, వాణి, సి స, బిల్ కలెక్టర్లు పలువురు పాల్గొన్నారు.

## ముత్తారం ఎంఈఓగా ఎన్.హరిప్రసాద్ బాధ్యతలు స్వీకరణ

**ముత్తారం.ఫిబ్రవరి.17.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం ఎంఈఓ గా ఎన్.హరిప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.మంథని మండలం కన్నాల పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న హరిప్రసాద్‌ను ముత్తారం మండల ఇన్చార్జి ఎంఈవోగా నియమిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు.ఎంఈఓ గా బాధ్యతలు



# స్వచ్ఛమైన మంచి నీటి సరఫరా, ఉపరి తల జలాశయాలను శుభ్ర పరచాలని ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ అరుణ శ్రీ

**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** స్వచ్ఛమైన రక్షిత మంచినీటిని సరఫరా చేయడానికై బ్లీచింగ్ , క్లోరినేషన్ ప్రక్రియ నిరంతరం చేపడుతుండడంతో పాటు నియమిత కాల వ్యవధిలో ఉపరితల జలాశయాలను శుభ్ర పరచాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదేశించారు. సోమవారం రామగుండం నగర పాలక సంస్థ వివిధ డివిజన్ లను సందర్శించి నీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల నిర్వహణ , పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు హెలిపాడ్ ట్యాంక్, కృష్ణా నగర్, మల్కాపూర్, జంఘాల పల్లి, న్యూ పోరట్ పల్లి ప్రాంతాలలో పర్యటించారు. మురుగు నీటి కాలువలను , సి ఎస్ ఆర్ నిధులతో నిర్మిస్తున్న సి సి రోడ్డు పనులను పరిశీలించారు. స్థానికులు వీధి దీపాల సమస్యలను దృష్టికి తీసుకురాగా వెలగని వీధి దీపాలను యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు చేయించి అన్ని వీధి దీపాలు వెలిగేలా చూడాలని ఆదేశించారు. అనంతరం ముప్పది తొమ్మిదవ డివిజన్ ప్రగతి నగర్ సందర్శించారు. పైప్ లైన్ల ద్వారా నీటి సరఫరా జరుగుతున్న%శీ%దున ఇంధన%శీ% ఆదా చేయడానికి , నీటి వృధా ను అరికట్టడానికి పవర్ బోర్ స్థానంలో చేతి పంపు అమర్చాలని ఆదేశించారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , ఇ ఇ రామన్ , ఎ ఇ తేజస్విని తదితరులు పాల్గొన్నారు.





# భూకబ్జాదారులతో వేగలేమంటూ మహిళ కన్నీళ్లు

## • వితంతువు అని చూడకుండా దౌర్జన్యం • మాకు చావే శరణ్యం ..

## • న్యాయం చేయాలంటూ స్టేషన్‌కు • ఎస్ హెచ్ ఓ కు ఫిర్యాదు



**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** అయ్యా మీకు రెండు చేతులు జోడించి మొక్కుతున్న నాకు న్యాయం చేయండి మీరు న్యాయం చేయకపోతే మాకు చావే శరణ్యం, కబ్జాదారుల నుండి బతకడం కష్టంగా ఉంది మీరే దిక్కు అంటూ కమలాపూర్ పోలీస్ స్టేషన్కు వచ్చి మహిళ కన్నీళ్లతో ఆవేదన వ్యక్తం చేస్తూ ఎస్ హెచ్ ఓ హరికృష్ణకు ఫిర్యాదు చేసింది. బాధితురాలు అరుణ తెలిపిన వివరాల ప్రకారం కమలాపూర్ కు చెందిన నిరుపేద పద్మశాలికి చెందిన తవుటం సూర్య ప్రకాష్ కు 1987లో ప్రభుత్వం పద్మశాలి బీసీ కాలనీలో రెండు గుంటల ఇళ్ల స్థలాన్ని మంజూరు చేసింది. అనారోగ్య కారణాలతో సూర్యప్రకాశ్ చనిపోగా భార్య అరుణ పిల్లలతో కలిసి కుటుంబ పోషణ కోసం మహారాష్ట్రలోని భీవండికి వెళ్ళిపోయింది. అప్పటి నుండి ఇంటి స్థలం ఖాళీగా ఉండగా గత ఏడాది క్రితం నిలువ నీడ కోసం అరుణ ఇంటి పనులు చేపట్టేందుకు సిద్ధం కాగా స్థానిక ఎస్సీ కులానికి చెందిన పులి రాజు అనే వ్యక్తి భయభ్రాంతులకు గురిచేసి మహిళ అని చూడకుండా ఇబ్బందులకు గురి చేశాడని, భూమి నాది అంటూ బెదిరించాడని, చివరకు 50 వేలు డిమాండ్ చేస్తే అంత డబ్బు ఇవ్వలేని నేను భయంతో వెళ్ళిపోయానని తెలిపింది.మళ్లీ ఇవాళ ఇల్లు కట్టుకునేందుకు ప్రోక్లైను తో పని చేస్తుండగా ఆ వ్యక్తికి సంబంధించిన అనుచరులు రవీందర్ అనే వ్యక్తి ఫోన్ చేసి బెదిరించడంతో ప్రోక్లిన్ పనులు నిలిపివేశారని, మా భూమిలో ఇల్లు కట్టుకుంటుంటే ఇలా కబ్జా చేసి బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తుంది. అంతేకాకుండా కాలనీలోని గౌరీదేవి అనే మహిళను కూడా బెదిరింపులకు గురి చేశారని మహిళలు అనేది చూడకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని కన్నీళ్లు పెట్టుకుంది. అసలే భర్త లేక చాలీచాలని పనులతో కుటుంబపోషణ చేస్తుంటే మా భూమిని కబ్జా చేసి మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నరని ఏడుస్తూ స్టేషన్కు వచ్చిన మహిళ విషయాన్ని అంతా ఫిర్యాదులో పేర్కొని ఎస్ హెచ్ ఓ హరికృష్ణ కు ఫిర్యాదు చేసింది. వెంటనే విచారణ చేపట్టి మాకు న్యాయం చేయాలని రెండు చేతులు జోడిస్తూ వేడుకుంటుంది. కాగా ఇదే విషయమై బిసి పద్మశాలి కాలనీకి చెందిన బాధితులు కలెక్టర్ కు, సీపీకి ఫిర్యాదు చేసిన కబ్జాదారుల ఆగడాలు ఏమాత్రం ఆగకపోవడంతో బీసీ



కాలనీ కుటుంబాలు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నాయని,నాకు న్యాయం జరగని ఎడల నా ఇంటి జాగలోనే నిరాహార దీక్ష చేస్తానని మహిళ ఆవేదన వ్యక్తం చేస్తుంది.

# మార్పు కోసం వస్తున్న ఆశీర్వదించండి....

## • విద్యను వ్యాపారం చేయలేదు, సేవ చేస్తున్న • స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి17(ది క్రైమ్ న్యూస్):** విద్యను వ్యాపారం చేయలేదని సర్వీస్ చేస్తున్నానని, మార్పు కోసం వస్తున్న ఆశీర్వదించండని స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. వాల్మీకి స్కూల్లో జరిగిన విలేఖల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజినెస్ చేసేవారు తన లాభం కోసం చూస్తారు గాని నిస్వార్థంగా సేవ చేయలేరన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను కాదని వేల కోట్ల సంపాదించిన కార్పొరేట్ వ్యక్తులకు పార్టీ టికెట్లు ఇచ్చి, పార్టీలు కార్యకర్తలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. నేడు 40 మంది ఉన్న శాసనమండలిలో ఎలాంటి చర్చ జరుగుత లేదన్నారు. తనను గెలిపిస్తే ఆరు సంవత్సరాల లో ప్రతి నెల జీతం ఒక్కొక్క మండలానికి ఇచ్చి కోచింగ్ సెంటర్లు, రీసెర్చ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చారు. ఈరోజు ఎమ్మెల్సీ అభ్యర్థులు వేలకోట్ల రూపాయలతో ఎన్నికలకు వస్తున్నారనీ పట్టభద్రులు ఆలోచించాలన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి రియంబర్స్మెంట్ తీసుకొచ్చి ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు మాటలు వేశారని, ఇప్పుడు రియంబర్స్మెంట్ రాక చాలామంది విద్యార్థులు చదువును కొనసాగించలేకపోతున్నారన్నారు. తస్మా




తరుపున ప్రతి ఒక్క పాఠశాల 500 ఓటర్లను బాధ్యతగా తీసుకొని డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేసి తన గెలుపు కోసం ప్రణాళిక రచించామన్నారు. జర్నలిస్టులకు ఇండస్థలాలు, ఉపాధ్యాయులకు సమస్యలను శాసనమండలిలో వినిపిస్తానన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

**ఎండపల్లి, ఫిబ్రవరి17(ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి పీఎస్ఆర్ కూడలి వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సింహాచలం జగన్ ఆధ్వర్యంలో తెలంగాణ జాతి పిత, రాష్ట్ర సాధకులు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...రానున్న రోజుల్లో మళ్లీ కెసిఆర్ భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని, ఇప్పటికే జనాలలో పూర్తిస్థాయి వ్యతిరేకత రావడం జరిగిందని అన్నారు.కెసిఆర్ పాలన సుభిక్ష పాలన అంటూ ప్రజలు గుర్తించి ఎన్నికల్లో కచ్చితంగా సమాధానం చెప్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంధం లక్ష్మి నారాయణ, మారం జగన్ మోహన్ రెడ్డి, పడిదేంనారాయణ, పడిదేం వెంకటేష్, పరందములు, మెరుగు జానీ, ఉప్పు రాజయ్య, రాజు, గౌరి చిరంజీవి, దేవి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ద్విచక్ర వాహనం ఢీకొని యువకుడి మృతి

**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంకేంద్రానికి చెందిన రామంచ మణివర్ధన్(18)అనే యువకుడు ఆదివారం సాయంత్రం ద్విచక్ర వాహనం డీకోన్న ఘటనలో తీవ్ర గాయాలై మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.....రామంచ మణివర్ధన్ ఆదివారం సాయంత్రం తన స్నేహితులైన మాతంగి రవిచంద్ర, తాండ్ర అభిలాష్,కత్తి హృతిక్ లతో కలిసి కత్తి హృతిక్ వ్యవసాయ పోలం వద్దకు వెళ్ళి తిరిగి నడుకుచుంటూ ఇంటికి వస్తున్న క్రమంలో వెనుక నుండి వస్తున్న ద్విచక్ర వాహనం మణివర్ధన్ ను అతివేగంగా ఢీకొట్టడంతో మణివర్ధన్ తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల సహాయంతో కుటుంబీకులు 108వాహనం ద్వారా కరీంనగర్ లోని అపోలో ఆస్పత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మణివర్ధన్ మృతిచెందాడు. మృతుడి తండ్రి రామంచ కిషన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ లక్ష్మీనారాయణ తెలిపారు.



# ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన బంగారు తెలంగాణ రూపశిల్పి కేసిఆర్

## - బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంట మహిపాల్



**శంకరపట్నం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలకేంద్రంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంట మహిపాల్ ఆద్వర్యంలో సోమవారం బిఆర్ఎస్ అదినేత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 71వ జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం గంట మహిపాల్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఉద్యమ వ్యూహకర్త బంగారు తెలంగాణ రూపశిల్పిని తెలంగాణ ప్రజలు ఏనాడూ మరువరని రానున్న రోజుల్లో పల్లెపల్లెలో కేసిఆర్ నినాదమే బలంచేకూరుతుందని అన్నారు. కేసిఆర్ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు పల్లె సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ లు రంజిత్ రావు,సర్వ తిరుపతి, మోరె శ్రీనివాస్, కేశవపట్నం మాజీ ఎంపీటీసీ గుర్రం రామస్వామి గౌడ్, పెద్ది శ్రీనివాస్ రెడ్డి కనకం నాగయ్య, నాయకులు గుర్రం శ్రీకాంత్ గౌడ్, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, కేతిరి శ్రీనివాస్ రెడ్డి, కొత్తపల్లి రవి యాదవ్, గొడిశాల తిరుపతి, కల్లెపల్లి తిరుపతి, బొజ్జ కుమార్, అలీమొద్దీన్, మన్సూర్, రాజశేఖర్, పార్థసారథి, అజిమొద్దిన్, దొంగల సత్తీష్, పెరుక రాజుమల్లు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ రెడ్డీస్ కార్మిక సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఈ సత్యనారాయణ ఘన విజయం



**కుత్బుల్లాపూర్ (ది క్రైమ్ న్యూస్) ఫిబ్రవరి:17** బాచుపల్లిలోని డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ పరిశ్రమలో సోమవారం నిర్వహించిన కార్మిక యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో%ూా%-4122 సంఘం తరపున పోటీచేసిన ఈ సత్యనారాయణ 167 ఓట్ల భారీ మెజార్టీతో తన సమీప ప్రత్యర్థి మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు పై ఘన విజయం సాధించారు. మొత్తం 243ఓట్లు కాగా 177 ఓట్లు మాత్రం పోల్ అయ్యాయి. ఇందులో%ూా%-4122 యూనియన్ నుండి ఈ. సత్యనారాయణ.%ూా%-110 యూనియన్ నుండి మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు పోటీపడ్డారు. గెలుపొందిన ఇ. సత్యనారాయణకు 172 ఓట్లు లభించాయి. ఆయన ప్రత్యర్థి ఎంపీ రఘునందన్ రావుకు కేవలం ఐదు ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో ఈ సత్యనారాయణ గెలుపొందినట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన కార్మిక శాఖ అధికారులు ఫలితాన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా భారీ మెజార్టీతో గెలుపొందిన ఈ సత్యనారాయణ మాట్లాడుతూ ఉద్యోగులు నాపై అత్యంత నమ్మకంతో భారీ మెజారిటీని ఇచ్చి గెలిపించారని అన్నారు. కార్మికుల న్యాయమైన కోరికలను నెరవేరేటట్టు యాజమాన్యంతో మాట్లాడి కార్మికులకు మెరుగైన జీతభత్యాలు అందేటట్టుగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మల్లేశం ప్రధాన కార్యదర్శి సుభాష్ రాజు నాగరాజు రామ్మోహన్ బలరాం రాజు రమేష్ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు. సత్యనారాయణ గెలుపుని పురస్కరించుకొని కార్మికులు పెద్ద ఎత్తున హర్షద్వారాలు చేస్తూ తమ సంతోషాన్ని తోటి కార్మికులతో పంచుకున్నారు.

# మహా కుంభమేళాకు బయలుదేరిన బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



**బెల్లంపల్లి ఫిబ్రవరి 17 ( ది క్రైమ్ న్యూస్ ):** బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈ రోజు ప్రయాగ్ రాజ్ లో జరిగే మహా కుంభ మేలాకు బస్సులో బయల్దేరిన టీపీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి,బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ గెల్లి జయరాం యాదవ్ , సిలువేరు సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ కటకం సతీష్, రోడ్డ శ్యామ్, మత్తమారి శ్రీనివాస్, డోలకాసి సత్తయ్య, భోగి శ్రీనివాస్, గంధం రమేష్ , వీరేశం, ఆనంద్, సిలువేరు శ్రీనివాస్, పోతరాజుల శ్రీనివాస్ ఈ కార్యక్రమానికి తదితరు బయలుదేరారు.

# కెసిఆర్ జన్మదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు



**ధర్మపురి, ఫిబ్రవరి 17, (ది క్రైమ్ న్యూస్):** ఉద్యమ నేత తెలంగాణ ప్రదాత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహా స్వామి వారి ఆలయంలో పట్టణ బిఆరెస్ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ధర్మపురి మాజీ పిఏసీఎస్ చైర్మన్ అయ్యోరి రాజేష్ మాట్లాడుతూ ఉద్యమ నేతగా, తెలంగాణ ప్రదాత అయిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నిండు నూరేళ్ళు జీవించాలని, తిరిగి మళ్ళీ తెలంగాణ ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించాలని ఆకాంక్షిస్తూ పట్టణ బిఆరెస్ నాయకుల సమక్షంలో శ్రీ లక్ష్మీ నృసింహా స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర రాక పూర్వం ఈ ప్రాంతం వెనుకబడిన ప్రాంతం, నీళ్ళు, నిధులు, కావలసిన వనరులు ఉండి నిర్లక్ష్యానికి గురైన ప్రాంతం అని రాజేష్ గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ కు అన్యాయం జరిగిందని, కెసిఆర్ మా తెలంగాణ ప్రాంత మాకే కావలే అని తెలంగాణ ఉద్యమాన్ని చేపట్టి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళను సహకారం చేసిన నాయుడు కెసిఆర్ అని గుర్తుచేశారు. ఎంతో కష్టంతో సాధించిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఎలాంటి కష్టాలు ఎదుర్కొంటున్నారో ప్రజలే గమనిస్తున్నారని రాజేష్ పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 60 సంవత్సరాలు ఎలాంటి అభివృద్ధి లేకుండా నిర్లక్ష్యానికి మన తెలంగాణ రాష్ట్రం గురైందో వాటిని తెలుసుకుని ప్రజలకు మ%శీ%చి పరిపాలన అందించిన నాయకుడే మన కెసిఆర్ అని ఆయన పేర్కొన్నారు. ఆనాడు నీళ్ళు ఉండి నీళ్ళు లేని పరిస్థితిని, రైతుల ఆకలి చావులు ఆత్మహత్యలతో తల్లడిల్లిన ప్రాంతాన్ని నేడు స్వరాష్ట్రం లో కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక సస్యశ్యామలం చేసిన గొప్ప మహనీయుడని ఈ సందర్భంగా రాజేష్ గుర్తుచేశారు. 24 గంటల కరెంటు, వైద్యం, విద్య, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి చేసి చూపించింది కెసిఆర్ కాదా అని ప్రతిపక్ష నాయకులను ఆయన ప్రశ్నించారు. అలాంటి నాయకులు నిండు నూరేళ్ళు జీవించాలని,



తిరిగి మళ్ళీ తెలంగాణ ముఖ్యమంత్రి గా రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించాలని ఆకాంక్షిస్తూ స్వామి వారిని కోరుకున్నట్లు మాజీ పిఏసీఎస్ చైర్మన్ అయ్యోరి రాజేష్ తెలిపారు. అనంతరం పట్టణంలోని నంది చౌక్ వద్ద కెసిఆర్ జన్మదిన%శీ% సందర్భంగా బిఆరెస్ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల బిఆరెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదేళ్ల కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారు

## • మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలో బిఆర్ఎస్ మండలాద్యక్షుడు తాళ్ళపెల్లి శేఖర్ గౌడ్ ఆద్వర్యంలో సోమవారం బిఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ 71వ జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై నాయకులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా రసమయి బాలకిషన్ మాట్లాడుతూ..... 60 ఏళ్ల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర కలను సకారం చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి తెలంగాణాను దేశానికే ఆదర్శంగా నిలిపారని కొనియాడారు. పేద బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత కెసిఆర్కే దక్కుతుందన్నారు. కేసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని కేసిఆర్ ఆయురారోగ్యాలతో ఉండి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం హరితహారం మొక్కలను నాటి, పాఠశాలలో విద్యార్థులకు,గ్రామస్థులకు పండ్లు పంపిణీ చెసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శాతరాజు యాదగిరి, పడాల సత్యనారాయణ గౌడ్, కోత్తూరి జగన్ గౌడ్, రెడ్డి సంపత్ రెడ్డి, ఎలగందుల సుదర్శన్, సిరిశెట్టి రాజెందర్ గౌడ్, రాంమంచ గోపాల్ రెడ్డి, పిట్టల మదు,ఉండింటి శ్యాం సన్, దండు రాములు, గోపు ఈశ్వర్ రెడ్డి,



మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీ లు నాయకులు కార్యకర్తలు కేసిఆర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దొంగతనాలే ప్రవృత్తిగా చేసుకున్నా ఇద్దరు దొంగలు అరెస్ట్

## • నిందితులను చాకచక్యంగా పట్టుకున్న సిఐ, ఎస్సై లు సిబ్బందిని అభినందించిన ఏసీపీ గజ్జి కృష్ణ



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తాళాలు వేసి వున్నా ఇళ్ళను టార్గెట్ గా ఎంచుకొని రాత్రి సమయంలో తాళాలను పగలగొట్టి బంగారు, వెండి వస్తువులను దొంగలించుకు వెళ్ళే ఇద్దరు దొంగలను సోమవారం పెద్దపల్లి పోలీసులు పట్టుకున్నారు. గత కొద్ది రోజుల క్రితం పెద్దపల్లి మండలంలోని చీకురాయి గ్రామంలోని లంక దాసరి పోచమ్మ ఇంటి తాళంను గుర్తు తెలియని దొంగలు పగలగొట్టి బంగారు అభరణాలను 23 వేల రూపాయల నగదు దోచుకెళ్లిన ఘటనలో బాధితులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగిందని,రాత్రి వేళలో పెద్దపల్లి రైల్వే కాలనీ లోగల ఎనగందుల రమాదేవి - శ్రీనివాస్ ఇంటి తాళంను గుర్తు తెలియని దొంగలు. (8 1/2) తులాల బంగారు ఆభరణాలు 22 తులాల బంగారు ఆభరణాలు మరియు %×××%. స్మార్ట్ వాచ్ టీవీ. ఐదు మొబైల్ ఫోన్ లను దొంగలించుకొని వెళ్ళినారని పిర్యాదుపై పెద్దపల్లి పోలిస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి నిందితులైన పెద్దపల్లి నివాసి ఎండి గౌస్ పాషా, కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామ నివాసి మేకల లాలూ ప్రసాద్ యాదవ్ లను పట్టుకొని వారి వద్ద నుండి నెక్లెస్ (15) గ్రాములు, 2). ముద్ద బంగారం(05) గ్రాములు మేకల లాలూ ప్రసాద్ యాదవ్ వద్ద నుండి బంగారు చైను (10) గ్రాములను స్వాధీనం చేసుకోనైనదని పెద్దపల్లి ఎస్సై తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దపల్లి బస్సు స్టాండ్ ఏరియా లో ఉండే గౌస్ పాషా, ఇతడు గతంలో బెల్లంపల్లి, మంచిర్యాల్ ఏరియా లో దొంగతనాలు చేసి, పట్టుబడి జైలు కి కూడా వెళ్ళినాడు. ప్రస్తుతం పెద్దపల్లి బస్ స్టాండ్ వద్ద గల హెూటల్ నందు స్వీపర్ గా పని చేస్తున్నాడు. మేకల లాలూ ప్రసాద్ యాదవ్ యొక్క స్వస్థలం పెగడపల్లి గ్రామం, కల్వశ్రీరాంపూర్ మండలం, పెద్దపల్లి జిల్లా. అతని చిన్న తనంలోనే తండ్రి చనిపోయినాడు. అతని ఒక అక్క మరియు అమ్మలతో కలసి గత (7) సంవత్సరాల నుండి పెద్దపల్లికి వచ్చి ఉంటూ కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నాడు .గౌస్ పాషా మరియు మేకల లాలూ ప్రసాద్ లు మంచి స్నేహితులు. వారు జల్సాలకు అలవాటుపడి సులభంగా డబ్బులు సంపాదించాలని దొంగాతనలనే ప్రవృత్తి గా ఎంచుకున్నారు. వారు పగటి పూట పెద్దపల్లి పట్టణం లో మరియు గ్రామాలలో తిరుగుతూ తాళాలు వేసి వున్నా ఇండ్లను గుర్తిస్తూ రాత్రి సమయంలో అట్టి ఇంటి తాళాలను పగలకొట్టి ఇంటిలోగల బంగారు మరియు వెండి ఆభరణాలను దొంగలించుకొని వాటితో జల్సాలు చేసేవారు. వారు అదేవిధంగా చీకురాయి గ్రామం లో , రైల్వేకాలనీ ఏరియాలో పైన పేర్కొన్న రెండు దొంగతనాలకు పాల్పడినారు. పెద్దపల్లి సబ్ డివిజన్ నందు ప్రాపర్టి కేసుల చేదన మరియు నియంత్రణ కోసం పెద్దపల్లి ఏసిపి జి.కృష్ణ పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ గారి అద్వర్యంలో రెండు టీం లను ఏర్పాటు చేయగా, పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్ సాంకేతిక టెక్నాలజీని ఉపయోగించి సోమవారం ఎండి గౌస్ పాషా, మేకల లాలూ ప్రసాద్ యాదవ్ లను పట్టుకోవడం జరిగిందిని, రెండు కేసులను చాకచక్యంగా టెక్నాలజీ ని ఉపయోగించుకుని చేదించిన సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సైలు లక్ష్మణ్ రావు, మల్లేష్, నరేష్, ఏఎస్ఐ తిరుపతి, కానిస్టేబుల్ రాజు,ప్రభాకర్,.రమేష్ లను ఏసిపి గజ్జి.కృష్ణ అభినందించారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



**కాటారం, డిసెంబర్ -17:(ది క్రైమ్ న్యూస్):** కాటారం మండల గారేపల్లి గ్రామంలో ఇటీవల కడారి దుర్గయ్య గారు మృతి చెందగా వారి దశ దిన కార్యక్రమంలో మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మధు, యువజన నాయకులు జక్కు రాకేష్ పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారితోపాటు జోడు శ్రీనివాస్,ఊర వెంకటేశ్వర రావు, జక్కు శ్రావణ్ , శ్రీలక్ష్మి చౌదరి, తొంబర్ల రమణ, వంగల రాజేంద్ర చారి, జాడి శ్రీశైలం, కొండపర్తి రవి, దుర్గం రాజేష్ మరియు తదితరులు పాల్గోన్నారు.

# కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల్లో ఆనందం... ఘనంగా మాజీ సీఎం జన్మదిన వేడుకలు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 17:** తెలంగాణ రాష్ట్ర ప్రధాన మాజీ సీఎం కేసీఆర్ పాలనలోనే అన్ని వర్గాలప్రజలు ఆనందంగా ఉన్నారని బీఆర్ఎస పార్టీ సెంటనరీకాలనీ పట్టణ అధ్యక్షుడు కాపురబోయిన బాస్కర్ అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల్లో బాగంగా రామగిరి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బీఆర్ఎస్ టీబీజీకేఎస్ పార్టీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈసందర్బంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు కంటనీరే మిగిల్చిందన్నారు. పదేండ్లు ముఖ్యమంత్రిగా కేసీఆర్ పాలనలో రాష్ట్ర ప్రజలు సుబిక్షంగా ఉన్నారని, ఈనాడు మళ్లీ కేసీఆర్ పాలననే ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ప్రజల కష్టాలు, బాధలు తెలిసిన నాయకుడు మాజీ సీఎం కేసీఆర్ అని, ఆయన తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఉపాధ్యాయులు నాగేల్లి సాంబయ్య,మహిళా మండల పార్టీ అధ్యక్షురాలు ఆశా కుమారి, మాజీ వైస్ ఎంపీపీ కాపురాబోయిన శ్రీదేవి,మాజీ ఎంపిటీసీ దర్ముల రాజా సంపత్,గ్రామ శాఖ అధ్యక్షులు సదానందం, బత్తిని ప్రశాంత్, నాయకులు. గౌతమ్ శంకరయ్య,అసం తిరుపతి, దేవా శ్రీనివాస్, గాజుల ప్రసాద్, రొడ్డ శ్రీను, యాకుబ్, కాటా అనిల్, కుమార్ యాదవ్,ఉదయ్,మైదం సతీష్, గుండం రవి, మహిళలు మైదం స్వప్న, అశ్విని, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

# కాటారంలో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



**భూపాలపల్లి (ది క్రైమ్ న్యూస్):** కాటారం మండల కేంద్రము గారేపల్లి ప్రధాన కూడలిలో భారత రాష్ట్ర సమితి (బి.ఆర్.ఎస్) పార్టీ ఆద్వర్యంలో కేసీఆర్ జన్మదినం సంధర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సంధర్భంగా జక్కురాకేష్, జోడు శ్రీనివాస్, రామిళ్ల కిరణ్ మాట్లాడుతూ నీళ్లు నిధులు నియామకాల కోసం టీఆర్ఎస్ (బి ఆర్ ఎస్)పార్టీని స్థాపించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఘనత భారత రాష్ట్ర సమితి పార్టీ అధినేత మాజీ సీఎం గౌ శ్రీ కేసీఆర్ గారికీ దక్కుతుందన్నారు. ప్రత్యేక రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమపథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. దశాబ్దాల కాలంగా బానిసత్వంలో ఉన్న తెలంగాణను బానిసత్వపు సంకెళ్ల నుండి విడిపించడానికి ప్రాణ త్యాగానికి సిద్ధమైన పోరాటయోధుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. ఆనాడు ఉద్యమ స్పూర్తిని ప్రజల్లో రగిలింది తెలంగాణ సాధించి బంగారు తెలంగాణ దిశలో పరుగులు పెట్టించిన గొప్ప పరిపాలనధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యాలతో దేశముఖ చిత్రంలో చిరునామాలేని తెలంగాణ రాష్ట్రం ,సంక్షేమ పథకాలతో దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. అభివృద్ధి లక్ష్యంగా సంక్షేమమే ప్రాణంగా స్వార్థం లేకుండా రాష్ట్రాన్ని పరిపాలించి ప్రజలను కంటిరెప్పల చూసిన మానవతావాది కెసిఆర్ అన్నారు. వ్యవసాయ రంగంలో పారిశ్రామిక రంగంలో విద్యా వైద్య సేవ రంగాల్లో తెలంగాణ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అద్భుత మేధాశక్తితో బంగారు తెలంగాణ వైపు దూసుకెళ్ళిందని కితాబిచ్చారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని సంక్షేమ పథకాలు ఉచిత విద్యుత్తు రైతుబంధు రైతు బీమా కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ దళిత బంధు కంటి. వెలుగువంటి గొప్ప పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసిన ఘనత మాజీ సీఎం.కేసీఆర్ గారికే దక్కిందన్నారు దేశం మొత్తం మాజి ముఖ్యమంత్రి కేసీఆర్ వైపు చూస్తుందని కొనియాడారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా స్వార్థం లేకుండా రాష్ట్రంలో పరిపాలన చేసినా ఒకే ఒక నాయకుడు కేసీఆర్ అన్నారు. కెసిఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ కెసిఆర్ నడుస్తున్న బాటలో పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఊర వెంకటేశ్వర రావు, మందల లక్ష్మారెడ్డి, శ్రీ లక్ష్మీ చౌదరి, నాగమణి, కొండగొర్ల వెంకటస్వామి, పంతకాని సడవలి, జాడి శ్రీశైలం తదితరులు ఉన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ అధినేత జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు






**భూపాలపల్లి/మహా ముత్తారం/ (ది క్రైమ్ న్యూస్):** మంథని నియోజకవర్గం, మహాముత్తారం మండలం బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి జన్మదినం సందర్భంగా సోమవారం మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గారి ఆదేశాల మేరకు మహాముత్తారం మండలకేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి, ఆయన అతిత్వరలో మళ్ళీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకొని, (తెలంగాణ రాష్ట్రా ప్రజలను మోసం చేస్తూ పరిపాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం) నుండి తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ కబంద హస్తాల నుండి కాపాడి సుభిక్ష పరిపాలన అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహాముత్తారం మండలం పిఎసిఎస్ చైర్మన్ సోమ శాంత కుమార్, మాజీ జెడ్పిటిసి మందాల రాజిరెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు, మార్క రాము గౌడ్ , మాజీ ఎంపీపీ మెంద వెంకటస్వామి, పెరటి సతీష్ రెడ్డి, కొర్ర జగపతి నాయక్, పంగ సంపత్, ముక్కెర శ్రీకాంత్ గౌడ్, మీర్జా సోలార్ బేగ్, సింగిల్ విండో డైరెక్టర్ లింగమల్ల రాజయ్య, బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పలువురు పాల్గొన్నారు.

# జై యోగేశ్వర ఇండస్ట్రీస్‌లో రూ. 9 కోట్ల బియ్యం మాయం

- హై కోర్టులో ముందస్తు బెయిల్‌కు ప్రయత్నం
- 'మామూలు'గా తీసుకున్న అధికారులు
- కోర్ట్ ఆదేశాలను ధిక్కరిస్తూ ఆస్తుల రిజిస్ట్రేషన్ నిజమేనా?

**లక్షెట్టిపేట, ఫిబ్రవరి 17 (ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం సీ ఏం ఆర్ కోసం ఇచ్చిన ధాన్యాన్ని బయట అమ్ముకున్న మిలర్లపై సీరియస్ గా దృష్టి పెట్టింది. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా విజిలెన్స్, కలెక్టర్ లు, రెవెన్యూ శాఖలు రంగంలోకి దిగి మిల్లుల్లో ముమ్మర తనిఖీలు చేసిన సంగతి తెలిసిందే.రాష్ట్ర వ్యాప్తంగా 2022-23, 2023-24 వానకాలం, యాసంగి సీజన్లలో ప్రభుత్వం రైతులు పండించిన వడ్లను కొనుగోలు చేసి మిల్లులకు కేటాయించగా మెజారిటీ రైస్ మిల్లర్లు ధాన్యం మాయం చేశారు. తాజాగా మండలంలోని కొత్తూరు గ్రామంలోని జై యోగేశ్వరా ఇండస్ట్రీస్ కూడా రూ. 9,06,85,020 ల బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించాల్సి ఉన్నట్లు అధికారులు తెలిపారు.

### పక్క ప్లాన్ తోనే మోసం చేస్తున్న మిల్లర్లు

చట్టాలలోని లొసుగులు అడ్డం పెట్టుకుని ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని సీ ఏం ఆర్ చేసి గడువులోగా ఇవ్వకపోగా పక్క ప్లాన్ తోనే ప్రభుత్వాన్ని మిల్లర్లు ముంచుతున్నారనే ప్రచారం జరుగుతోంది. గత ప్రభుత్వ హాయంలో బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ లేకుండానే ధాన్యం కేటాయించడంతో మిల్లర్ల అక్రమాలకు అడ్డు లేకుండా పోయింది. కొందరు రైస్ మిల్లులను లీజుకు తీసుకుని రూపాయి పెట్టుబడి లేకుండా కూడా ప్రభుత్వాన్ని మోసం చేసిన సంఘటనలున్నాయి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాత విధానానికి స్వస్తి పలికి మంత్రివర్గం ఉప సంఘం నివేదిక కేబినెట్ ఆమోదంతో జీ ఓ 27 ను అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఇదిలా ఉండగా, ఆర్ ఆర్ యాక్ట్ నోటీసులు జారీ అవుతున్నాయని తెలుసుకుని మిల్లర్లు తమ ఆస్తులను రికవరీకి ముందే అమ్మేసుకుని సొమ్ము చేసుకుంటున్నారు. వచ్చిన డబ్బును బినామీల పేరు మీద రియల్ ఎస్టేట్, ఇతర బిజినెస్ లలో పెట్టుబడిగా పెడుతున్నట్లు తెలుస్తోంది.

### జై యోగేశ్వరా రైస్ మిల్ పై ఆర్ ఆర్ యాక్ట్, క్రిమినల్ కేసు!

ప్రభుత్వ నిబంధనల మేరకు గడువులోపు సీ ఏం ఆర్ ఇవ్వని జై యోగీశ్వరా ఇండస్ట్రీస్ యజమాని గంప మధుపై సివిల్ సప్లై అధికారులు రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రయోగించారు. గతేడాది నవంబర్ 2న గంప మధుకు చెందిన స్థిర చరాస్తులను జప్తు చేయాలని స్థానిక తహసీల్దార్ దిలీప్ కుమార్ డిమాండ్ నోటీసు కూడా జారీ చేశారు. %ఫ్రొ చీ%. 35850/ 2024 ద్వారా మిల్లర్ పై క్రిమినల్, ఆర్ ఆర్ యాక్ట్ ను అమలు చేశారు. అంతేకాకుండా ఈ నెల 12 న జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీకళ ఫిర్యాదుతో పోలీసులు జై యోగీశ్వరా ఇండస్ట్రీస్ రైస్ మిల్ ప్రోప్రైటర్ గంప మధు పై వరి ధాన్యం 513.357 మెట్రిక్ టన్స్, మొత్తం రూ. 10,30,60,953 కోట్లు ప్రభుత్వానికి చెల్లించాలని చీటింగ్, ఇతర క్రిమినల్ కేసులు నమోదు చేశారు.

### హై కోర్టు ఆదేశాల అమలేది?


మిల్లర్ల ఆగడాలపై హై కోర్టు గతంలోనే స్పష్టమైన ఆదేశాలిచ్చింది. డీ ఫాల్టర్ అయిన మిల్లర్ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చూడాలని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ ఇతర శాఖలకు ఆదేశాలిచ్చింది కానీ కొందరు మిల్లర్లు ఆర్ ఆర్ యాక్ట్ నిబంధనలు తమకు ఇబ్బందిగా మారకముందే ఆస్తులను బినామీలకు మార్చడం లేదా ఇతరులకు అమ్మేయడం చేస్తున్నట్లు తెలుస్తోంది. నోటీసుల నుంచి కేసుల వరకు అధికారులు కూడా మిల్లర్లకు ఇతోధికంగా సహకరిస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా హై కోర్ట్ కు వెళ్లి ముందస్తు బెయిల్ కోసం ప్రభుత్వాన్ని ముంచిన మిల్లర్లు ప్రయత్నాలు చేయడం కొసమెరుపు.


### మాములుగా' తీసుకుంటున్న అధికారులు

ధాన్యం మిల్లుల్లో దించుకుని అధికారులు తనిఖీలకు వెళ్ళినప్పుడు ఇక్కడ కొంచెం, అక్కడ కొంచెం ధాన్యం నిల్వలు ఉన్నట్లు మిల్లర్లు బుకాయిస్తు వచ్చారు. కానీ టాస్క్ ఫోర్స్ అధికారులు ఆకస్మిక దాడులు చేయడంతో ఈ తతంగం బయటపడింది. అధికారులను మభ్యపెడుతూ మిల్లర్లు రూ. కోట్లలో దోచి లక్షల్లో అధికారులకు మామూళ్లు ఇస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా పలు రైస్ మిల్లుల నుంచి రూ. 133 కోట్ల విలువైన ధాన్యం మాయమవుతున్న అధికారులు ఇన్నాళ్లుగా ఏం చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు అధికారుల పనితీరు ఉందనే విమర్శలున్నాయి.







LOWER COURT DETAILS

PRAYER

call for the records in the FIR No 24 of 2025 dated 12 02 2025 on the file of the Police Station xettipet Mancheril District against the Petitioner and quash the same and pass

PETITIONER(S)

| No | Petitioner(S) Name |
| --- | --- |
| | Madhu Gampa<br>S/o Gampa Srinivas aged about 29 years Occ Business R/o H No 1257 Godavari Road Near Airt<br>Tower Mancherial District Telangana 504 215 |

RESPONDENT(S)

| No | Respondent(S) Name |
| --- | --- |
| | The State of Telangana<br>Rep by its Public Prosecutor Through P S Luxettipet Mancherial District High Court of State o<br>Telangana Hyderabad |

# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ 71వ జన్మదిన వేడుకలు

- వృక్షార్జన, రక్తదాన శిబిరం, వార్డు వార్డున, గ్రామ గ్రామాన కేక్ కటింగ్‌లతో ఉత్సాహంతో వేడుకలు నిర్వహించిన బిఆర్ఎస్ శ్రేణులు తిరిగి మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ గారే రావాలి
- పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఉద్యమ నాయకుడు స్వరాష్ట్ర సాధకుడు బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ 71 జన్మదిన సందర్భంగా వృక్షార్జన, రక్తదాన శిబిరాలు, వార్డు వార్డున, గ్రామ గ్రామాన కేక్ కటింగ్ లతో ఉత్సాహంతో పెద్దపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణకు తిరిగి ముఖ్యమంత్రిగా కేసీఆర్ గారే రావాలని పెద్దపల్లి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పెద్దపల్లి బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేసీఆర్ బర్త్ డే వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు.అనంతరం బిఆర్ఎస్ నియోజవర్గ యువకులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, రక్తదానం చేసిన యువకులకు శీతల పానీయాలు, వారికి రక్తదానం చేసినట్లు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సాధకులు ఆనాటి ఉద్యమ సారథి తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి 71వ జన్మదిన సందర్భంగా పెద్దపల్లి నియోజకవర్గం లోని బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు అత్యంత ఉత్సాహంతో జన్మదిన వేడుకలను జరుపుకోవడం జరిగిందని, గ్రామ గ్రామాన, పట్టణంలో వార్డు వార్డులో కేక్ కట్ చేసి, గ్రీన్ ఇండియా చాలెంజ్ లో భాగంగా కేసీఆర్ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని చేపట్టిన వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా, ఒకవైపు కేక్ కట్ చేసి సంబరాలతో పాటు మొక్కలు నాటి వృక్షార్చన కార్యక్రమాన్ని బి ఆర్ ఎస్ శ్రేణులు చేపడుతున్నారని పేర్కొన్నారు.పెద్దపల్లి పట్టణ కేంద్రంలో, బిఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో వృక్షార్జన కార్యక్రమాన్ని చేపట్టడంతో పాటు, జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ యువకుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి, యువకులు ఈ సందర్భంగా రక్తాన్ని దానం చేయడం అభినందనీయమనీ అన్నారు. రక్తదాన శిబిరంలో ఉప్పు రాజ్ కుమార్, లైసెట్టి బిక్షపతి, గుండేటి మధు యాదవ్, జక్కుల శ్రీకాంత్, డి శ్రీనివాస్, నెత్తెట్ల సతీష్, బొంకురి నిఖిల్, టి వెంకటేష్, మెట్టు సమ్మయ్య గౌడ్, గుండేటి మహేందర్, ఎం ప్రశాంత్, పి శ్రీనివాసరెడ్డి, మహమ్మద్ అభుమియా, కాంతాల వీరయ్య, జి మహేష్ తదితరులు రక్తదానం చేశారు .గౌరవ తొలి తెలంగాణ ముఖ్యమంత్రి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భగవంతుడు వారికి ఆరోగ్యాన్ని, ఆనందాన్ని, సంతోషాన్ని ఇవ్వాలని మళ్లీ తిరిగి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా అధికారాన్ని చేపట్టి తెలంగాణ ప్రజలందరికీ మరింత గొప్ప సేవ చేయాలన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరి తరపున, ఇక్కడున్న నాయకుల అందరి తరపున మరొక్కసారి కేసీఆర్ గారికి మరొక్కసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతారెడ్డి, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, పెద్దపల్లి మండల పార్టీ ఇన్చార్జి బండారి శ్రీనివాస్ గౌడ్, టి ఆర్ ఎస్ వి జిల్లా కో ఆర్డినేటర్ కోయడ సతీష్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ మోబినొద్దీన్, వార్డు మాజీ కౌన్సిలర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పాక్స్ డైరెక్టర్లు, మాజీ గ్రామాల వార్డు సభ్యులు, బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు, బి ఆర్ ఎస్ పట్టణ వార్డు అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







# ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యం నాణ్యమైన విద్య అందుతుంది

**- జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి.ఎం. షేక్**
**రచపల్లిలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు**



**ధర్మారం, ఫిబ్రవరి 17 (ది క్రైమ్ న్యూస్ ):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని రచ్చపల్లి గ్రామం ప్రాథమిక పాఠశాలలో సోమవారం రోజు కిండర్ గార్టెన్ గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. ప్రవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నర్సరీ, ఎల్ కె జి, యు కే జీ విద్యార్థులకు విద్యాసంవత్సరం ముగింపు సందర్భంగా ప్రీ ప్రైమరి పూర్తి చేసుకొని ప్రాథమిక స్థాయికి వెళుతున్న సమయాన ఈ వేడుక నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి. ఎం.షేక్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యంతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్నామని కాబట్టి ప్రతీ ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని కోరారు. రచ్చపల్లి పాఠశాల ఉపాధ్యాయ బృందం ఇలాంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహించటం ఎంతో సంతోషదాయకం అన్నారు. ఈ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు మరియు బోధనాభ్యసన ఆదర్శవంతంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల కృషి మూలంగా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు రావటం అభినందనీయమని పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎఫ్.ఎల్.ఎన్ కార్యక్రమం అమలు చేయటం ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు అద్భుతమైన ప్రగతిని కనబరుస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కిండర్ గార్టెన్ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పోతు ప్రభాకర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రామన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల వంశీ మోహనా చార్యులు, ఉపాధ్యాయులు సంపత్, లక్ష్మణ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ తాళ్లపల్లి ప్రమీల, అంగన్వాడీ టీచర్ రచన, విద్యార్థులు, తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలు పరిరక్షణే లక్ష్యంగా కమీషనరేట్ పోలీస్ శాఖ

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**
**- ఫిర్యాదుదారుల వద్దకు వచ్చి ఫిర్యాదులు స్వీకరించిన రామగుండం సిపి**



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా రామగుండం కమీషనరేట్ పోలీస్ శాఖ పని చేస్తుందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు సోమవారం వచ్చిన ఫిర్యాదుదారుల వద్దకు నేరుగా సిపి ఎం.శ్రీనివాస్ వచ్చి స్వయంగా వారి సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించి, వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్‌ల సిఐ, ఎస్ఐలతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా పని చేయాలని సూచించారు.

# చెట్టుపై నుండి పడి వ్యక్తి మృతి



**ఎండపల్లి:ఫిబ్రవరి17(ది క్రైమ్ న్యూస్):** చెట్టుపై నుండి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన శానబండ గ్రామంలో చోటు చేసుకుంది. ఉమ్మడి వెల్గటూర్ మండల ఎస్సై ఉమాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం... జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం శానబండ గ్రామానికి చెందిన కదారి లచ్చయ్య (48) ఆదివారం చేగ్యం గ్రామానికి చెందిన ఉప్పు బాబన్న చింత చెట్టుపై కాయలు తెంపడానికి వెళ్లిన క్రమంలో లచ్చయ్య చెట్టు పై నుండి ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడడంతో గాయాలు అవ్వగా స్థానికులు గమనించి వెంటనే కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం మృతిచెందాడు. మృతుడి భార్య కదారి భాగ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ఉమా సాగర్ తెలిపారు.

### ఎఐఎఫ్టీయూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ విజవంతం చేయండి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 17:** ఈ నెల 23న రాజ్యలక్ష్మి గార్డెన్ మార్కండేయ కాలనీ గోదావరిఖని లో కార్మిక, కర్షక ఐక్యత సాధించి కార్పొరేటికరణ కాంట్రాక్టు కరణ దోపిడిపై కార్మిక సమస్యల పైన జరగబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.సోమవారం ఆర్.జి-త్రీ అడ్యాల ప్రాజెక్టు ఓసిపి-టు కార్మికులను కలిసి గేట్ మీటింగ్ లు నిర్వహిస్తూ ఎన్నికలకు ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను సింగరేణిలో గెలిచిన సంఘాలు అమలు చేయాలని. గై హాజర్ పేరు మీద కార్మికులను తొలగించే విధానాన్ని నిలిపివేయాలని. డిస్మిస్ చేసిన కార్మికులను ఉద్యోగాలకు తీసుకోవాలని. మార్ పేర్లతో ఇబ్బంది పడుతున్న కార్మికుల సమస్యలను యజమాన్యం. వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ . పెనాల్టీ . విధానాన్ని రద్దు చేయాలని కార్మికులకు ఇచ్చిన హామీలను గెలిచిన సంఘాలు. విఫలమైనయని. కార్మిక సమస్యల పైన కార్మికులు వర్గం ఐక్యంగా ఉద్యమించాలని. కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేయాలని ఎఐఎఫ్టీయూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను విజయవంతం చేయాలని కరపత్రాలను రిలీజ్ చేస్తూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఐఎఫ్టీయూ నాయకులు ఎం.రాయమల్లు, జి.రాములు, టి.రత్నకుమార్, ఎం. రామస్వామి, బి.యాకన్న, అరుణోదయ నాయకులు పల్లె లింగయ్య, జనగాం.చిన్నయ్య, సిహెచ్ యాకూబ్, సదానందం, శ్రీను, శంకర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# విశ్వజి



# ఎండాకాలం వడదెబ్బ తగలకుండా ఉండాలంటే ఇది తినాల్సిందే,

## ఎలా చేసుకోవాలో చెప్తాను రండి!

ఎండాకాలం వచ్చేసింది. ఎండలు మండిపోతున్నాయి. ఈ ఎండాకాలం ప్రతి ఇంట్లో కచ్చితంగా ఉండాల్సిన వంటకం ఏదైనా ఉందంటే, అది రాగి అంబలి. ఎండాకాలం దీనిని తాగడం వలన శరీరానికి ఎంతో ప్రయోజనాలు చేకూరుతాయి. దీనిని తాగడం వలన శరీరం చల్లబడడంతో పాటు ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఎంతో లభిస్తాయి. చాలా మందికి దీనిని సరైన రీతిలో ఎలా చేసుకోవాలో తెలియదు. అందుకే ఈరోజు ఈ స్టోరీలో రాగి అంబలి ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది తెలుసుకుందాం. కావలసినవి: 1 కప్పు రాగులు 1/2 లీటరు పెరుగు 2 లీటర్ల నీరు 2 ఉల్లిపాయలు 2 పచ్చిమిర్చి రుచికి తగినంత ఉప్పు

తయారు చేసే విధానం అర లీటరు పెరుగులో అర లీటరు నీరు వేసి కలపాలి. తర్వాత దానిని గరిటెతో తిప్పుతూ కదిలించి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక గిన్నె తీసుకొని ఒక గిన్నెలో రాగి పిండి తీసుకుని, దానికి అర కప్పు నీళ్లు పోసి బాగా కలపాలి. ఇలా కలుపుతున్నప్పుడు, ముద్దగా ఉండకూడదు. “షాకింగ్..అయోధ్య రామాలయం ప్రధాన పూజారి కన్నుమూత” తరువాత అందులో ఒకటిన్నర కప్పుల నీళ్లు పోసుకొని మరిగించాలి. నీళ్లు మరిగేటప్పుడు, కలిపిన పిండిని వేసి బాగా కలపాలి. తరువాత రుచికి సరిపడా ఉప్పు వేయాలి. రాగులు మాల్ట్ లాగా మారినప్పుడు, మంటను ఆపివేయండి. రాగులు చల్లబడిన తర్వాత, పెరుగులో నీళ్లు పోసి, కలిపి, మజ్జిగ వేసి, మళ్ళీ కలపండి. తరువాత దీన్ని ఒక మట్టి గ్లాసులో పోసుకోవాలి. అనంతరం దానిపై ఉల్లిపాయ, పచ్చి మిరపకాయలను వేసుకొని సర్వ్ చేసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే రాగి అంబలి సిద్ధమైనట్లే.


# ప్లాస్టిక్ బాక్సుల్లో ఆహారం తింటున్నారా?

## మీ ఆరోగ్యాన్ని దేవుడు కూడా కాపాడలేడు!



చెడు కొలెస్ట్రాల్ సమస్య ఇప్పుడు చాలామందికి అతి పెద్ద సమస్యగా మారింది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పేరుకుపోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయి .ముఖ్యంగా గుండెపోటు, చెడు కొలెస్ట్రాల్ సమస్యతోనే వస్తుంది. మన ఆహారపు అలవాట్లు, జీవనశైలి, ఒత్తిడితో కూడుకున్న జీవితం వెరసి లెక్కకు మిక్కిలి చెడు కొలెస్ట్రాల్ తో బాధపడుతున్నారు. ప్లాస్టిక్ డబ్బాలలో ఆహారం ప్రస్తుతం మనం చాలా హానికరమైన పరిస్థితుల మధ్య బ్రతుకుతున్నాం. ప్రతి దానికి మనం ప్లాస్టిక్ ను ఎక్కువగా వినియోగించడం మన ఆరోగ్యానికి, మన మనుగడకే ముప్పు తెస్తుంది. ప్లాస్టిక్ టీ కప్పులు, సంచులు, డబ్బాలు, టిఫిన్ బాక్సులు ఇలా ఒకటేమిటి, ఎక్కడ చూసినా మనం ప్లాస్టిక్ నే ఉపయోగిస్తున్న పరిస్థితి ఉంది. అంతేకాదు బయట హెూటల్స్ లో ఫుడ్ ఆర్డర్ పెట్టుకున్న ప్లాస్టిక్ డబ్బాలలో వారు వేడివేడి ఆహారాన్ని పంపిస్తున్నారు. 2025 ఫిబ్రవరి తరువాత వీరికి అఖండ ధనయోగం ఉందన్న బాబా వంగా! ప్లాస్టిక్ కంటైనర్లో పెట్టిన ఆహారంతో పేగులు డ్యామేజ్ స్కూల్స్, కళాశాలలకు వెళ్లే చిన్నారులకు కూడా ప్లాస్టిక్ కంటైనర్లలో ఆహారాన్ని పెట్టి పంపిస్తున్న పరిస్థితి ఉంది. అయితే ప్లాస్టిక్ కంటైనర్లలో పెట్టిన వేడివేడి ఆహారాన్ని తినడం ఎంత మాత్రం మంచిది కాదని పరిశోధకులు చెబుతున్నారు. ప్లాస్టిక్ డబ్బాలలో ఉండే మైక్రో ప్లాస్టిక్ వేడివేడి ఆహారాన్ని అందులో వేసినప్పుడు ఆహారంలోకి చేరి మన ప్రేగులలోకి వెళుతుందని ఇది మన ప్రేగులలో సున్నితమైన పైపొరను డామేజ్ చేస్తుందని చెబుతున్నారు. గుండె జబ్బుల రిస్క్ ప్లాస్టిక్ కంటైనర్లలో తినడం కారణంగా కంజెస్టివ్ హార్ట్ ఫెయిల్యూర్ రిస్క్ కూడా అధికంగా ఉంటుందని చాలా మంది పరిశోధకులు వెల్లడించారు. ప్లాస్టిక్ కంటైనర్లలో ఫుడ్ తినడం కారణంగా రక్తప్రసరణ దెబ్బతింటుందని, ఫలితంగా గుండెజబ్బుల ప్రమాదం పెరుగుతుందని కూడా హెచ్చరిస్తున్నారు. ఎవరైతే గుండెజబ్బులతో బాధపడతారో వారు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా ఆపేయాలని కూడా చెబుతున్నారు. క్యాన్సర్ రిస్క్ ప్లాస్టిక్ బాక్స్ లో ఉండే మైక్రో ప్లాస్టిక్ కడుపులోకి వెళితే క్యాన్సర్ వంటి ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం కూడా ఉందని హెచ్చరిస్తున్నారు.ప్లాస్టిక్ డబ్బాలలో తినే కంటే స్టెయిన్లెస్ స్టీల్ కంటైనర్లు ఆహారం పెట్టుకోవడానికి, తినడానికి చాలా మంచిదని చెబుతున్నారు. గ్లాస్ కంటైనర్లు వినియోగించినా మంచిదేనని చెబుతున్నారు. ప్లాస్టిక్ వాటర్ బాటిల్ కంటే కాపర్, స్టీల్ వాటర్ బాటిల్స్ వాడడం మంచిదని చెబుతున్నారు. పర్యావరణానికి అనుకూలంగా ఉండే టిఫిన్ బాక్స్ లను, కంటైనర్లను ఆహారాన్ని పెట్టుకోవడానికి తినడానికి వినియోగించుకోవాలని సూచిస్తున్నారు.

# చెడు కొలెస్ట్రాల్ తగ్గించే ఆయుర్వేద చిట్కాలు!




చెడు కొలెస్ట్రాల్ సమస్య ఇప్పుడు చాలామందికి అతి పెద్ద సమస్యగా మారింది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పేరుకుపోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయి .ముఖ్యంగా గుండెపోటు, చెడు కొలెస్ట్రాల్ సమస్యతోనే వస్తుంది. మన ఆహారపు అలవాట్లు, జీవనశైలి, ఒత్తిడితో కూడుకున్న జీవితం వెరసి లెక్కకు మిక్కిలి చెడు కొలెస్ట్రాల్ తో బాధపడుతున్నారు. చెడు కొలెస్ట్రాల్ తగ్గించే ఆయుర్వేద చిట్కాలు చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించుకునేందుకు చాలా ఆయుర్వేదిక చిట్కాలు ఉన్నాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. కొన్ని రకాల ఆయుర్వేద మూలికలతో చెడు కొలెస్ట్రాల్ కు చెక్ పెట్టవచ్చు అని చెబుతున్నారు. మరి చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించే యా ఆయుర్వేద మూలికలు, దివ్య ఔషధాలు ఏమిటో తెలుసుకుందాం. గుగ్గిలం ఆయుర్వేదంలో అద్భుత గుణాలు ఉన్న గుగ్గిలంతో రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించవచ్చు. గుగ్గిలంలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి ఎంతగానో దోహదం చేస్తాయి. అయితే గుగ్గిలం వాడే విషయంలో ఆయుర్వేద వైద్య నిపుణుల సలహా తీసుకోవాలి. శొంఠి శొంఠిలో మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి పనికి వచ్చే ఎన్నో పోషకాలు ఉంటాయి. ఇందులో ఉండే సమ్మేళనాలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.శొంఠి తీసుకోవడం వల్ల నొప్పులు, వాపులు తగ్గుతాయి. జీర్ణ సమస్యలు పరిష్కరించబడతాయి. ఇది శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి దోహదం చేస్తుంది. పసుపు పసుపులో కర్కుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది రక్తంలో ఉన్న చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుంది. పసుపును తీసుకోవడం వల్ల మన శరీరంలో మంచి కొలెస్ట్రాల్ పెరిగి చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మీ ఆరోగ్యాన్ని దేవుడు కూడా కాపాడలేడు! “ %ూశీష్ఠవతీవఎ దీఎ% త్రిఫల ఆయుర్వేదంలో త్రిఫల ఎంతో అద్భుతమైన ఔషధం. త్రిఫల లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఉసిరికాయ, తానికాయ, కరక్కాయలను కలిపి త్రిఫల చూర్ణాన్ని తయారు చేస్తారు త్రిఫల చూర్ణాన్ని రెగ్యులర్ గా తీసుకుంటే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. అశ్వగంధ ఆయుర్వేదంలో అశ్వగంధ కు కూడా చాలా ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. అశ్వగంధలో ఉండే పోషకాలు రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. పాలతో కలిపి అశ్వగంధను తాగితే ఆరోగ్యం మెరుగుపడుతుంది. మెంతి నీరు మెంతి నీళ్లలోనూ పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తంలో ఉన్న చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి ఎంతగానో దోహదం చేస్తాయి. ప్రతిరోజు మెంతులను నానబెట్టి ఆ నీటిని తాగడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది.


# మార్కెట్

## భారత్‌లో భారీగా తగ్గిన చక్కెర ఉత్పత్తి..! ధరలు పెరుగుతాయా..?



భారత్‌లో ప్రస్తుత సీజన్‌లో చక్కెర ఉత్పత్తి భారీ తగ్గింది. మొత్తం ఉత్పత్తి 27 మిలియన్ మెట్రిక్ టన్నుల కంటే తక్కువగా ఉంటుందని అంచనా. గత సంవత్సరం 31.8 మిలియన్ మెట్రిక్ టన్నుల కంటే గణనీయంగా తగ్గింది. ఈ విషయాన్ని సెంట్రమ్ నివేదికలో పేర్కొంది. ఫిబ్రవరి 15, 2025 నాటికి దేశంలో చక్కెర ఉత్పత్తి 19.77 ఎంఎంటీ కాగా.. గత సీజన్ ఇదే సమయానికి కంటే 12శాతం తక్కువ. చక్కెర ఉత్పత్తి తగ్గుదలకు ప్రధాన కారణం ఇథనాల్ ఉత్పత్తికి ఎక్కువగా చెరకును ఉపయోగించడం కారణంగా.. చక్కెర ఉత్పత్తికి కొరత ఏర్పడింది. నివేదిక ప్రకారం.. రాష్ట్రాల వారీగా చక్కెర ఉత్పత్తిని పరిశీలిస్తే.. మహారాష్ట్రలో భారీగా ఉత్పత్తి తగ్గింది. ఏకంగా 14శాతం ఉత్పత్తి పడిపోయింది. కర్ణాటకలో 13శాతం, ఉత్తరప్రదేశ్‌లో 8శాతం తగ్గుదల నమోదైంది. గతపక్షం రోజుల్లో కర్ణాటకలో చెరకు లభ్యత 22శాతం తగ్గింది. మహారాష్ట్రలో చెరకు లభ్యత గత సంవత్సరంతో పోలిస్తే 7.8 శాతం తగ్గింది. అయితే, ప్రస్తుత సీజన్‌లో యూపీలో చెరకు లభ్యత 1.4 శాతం పెరుగుదలతో స్థిరంగానే ఉన్నది. చెరకు సరఫరా తగ్గడంతో అనేక మిల్లులు ఊహించిన సమయం కంటే ముందుగానే క్రషింగ్ కార్యాకలాపాలను నిలిపివేశాయి. జనవరి 31 నాటికి 23 మిల్లులు క్రషింగ్‌ను ఆపగా.. ఫిబ్రవరి 15 నాటికి ఈ సంఖ్య 51కి చేరింది. ప్రస్తుత సీజన్‌లో చెరకు క్రషింగ్ 4.5శాతం తగ్గి 218 మిలియన్ మెట్రిక్ టన్నులకు చేరుకుంది. గత సీజన్‌లో 228 ఎంఎంటీలుగా ఉన్నది. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా బియ్యం ధరల పెంపును ఉపసంహరించుకుంది. కిలోకు రూ.22.5గా నిర్ణయించింది.

# ఎనిమిది రోజుల నష్టాలకు బ్రేక్..



స్వల్ప లాభాల్లో ముగిసిన మార్కెట్లు దేశీయ స్టాక్ మార్కెట్లు ఎనిమిది రోజుల నష్టాలకు ఎట్టకేలకు బ్రేక్ పడింది. సోమవారం సెషన్‌లో మార్కెట్లు స్వల్ప లాభాల్లో ముగిశాయి. ఫార్మా, మెటల్, ఫైనాన్షియల్ రంగాల్లో మద్దతుతో సూచీలు లాభపడ్డాయి. గ్లోబల్ మార్కెట్లలో మిశ్రమ సంకేతాల మధ్య సూచీలు ఉదయం బలహీనంగా ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత కొద్దిసేపటికే అమ్మకాల ఒత్తిడికి గురయ్యారు. పెరుగుతూ.. పడిపోతూ.. ఒడిదొడుకులను ఎదుర్కొన్నాయి. చివరకు స్వల్ప లాభాలతో బయటపడ్డాయి. సెన్సెక్స్ క్రితం సెషన్‌తో పోలిస్తే.. సోమవారం ఉదయం 75,641.41 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలయ్యాయి. ఇంట్రాడేలో 75,294.76 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. అత్యధికంగా 76,041.96 పాయింట్లకు పెరిగింది. చివరకు 57.65 పాయింట్ల లాభంతో 75,996.86 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 30.25 పాయింట్లు పెరిగి.. 22,959.50 వద్ద ముగిసింది. నిఫ్టీలో బజాజ్ ఫిన్‌సర్వ్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, పవర్ గ్రిడ్ కార్ప్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, శ్రీరామ్ ఫైనాన్స్ లాభాలను ఆర్జించాయి. ఎం అండ్ ఎం, భారతి ఎయిర్‌టెల్, విప్రో, టీసీఎస్, ఇన్ఫోసిస్ నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం పెరగ్గా.. స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.6శాతం పడిపోయింది. ఆటో, ఐటీ, టెలికాం, మీడియా 0.5శాతం నుంచి ఒకశాతం వరకు పతనమయ్యాయి. ఫార్మా, పీఎస్‌యూ బ్యాంక్, ఎనర్జీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్, మెటల్ సూచీలు 0.5-1 శాతం పెరిగాయి. ఎన్‌టీపీసీ, టాటా మోటార్స్, పవర్ గ్రిడ్, ఎస్‌బీఐ, హీరో మోటోకార్ప్, కోల్ ఇండియా, తాన్లా ప్లాట్‌ఫామ్స్, కిర్లోస్కర్ ఆయిల్, డేటా ప్యాటర్న్స్, కార్బోరండం, ఈఐహెచ్, రిలాక్సో ఫుట్‌వేర్, టాటా టెలిసర్వీసెస్, పీఎన్‌సీ ఇన్‌ఫ్రాటెక్, జ్యోతి ల్యాబ్స్, అనుపమ్ రసాయనన్, టిటాగర్ రైల్, థర్మాక్స్, ఎన్‌ఎండీసీ స్టీల్, షాపర్స్ స్టాప్, బాలాజీ అమైన్స్, గ్రాఫైట్ ఇండియా సహా 900 కంటే ఎక్కువ స్టాక్‌లు బీఎస్ఇలో 52 వారాల కనిష్ఠానికి చేరుకున్నాయి.

## ఏబీఎస్‌తో పల్సర్ ఎన్ఎస్125

### ప్రారంభ ధర రూ.1.06 లక్షలు

పూణె, ఫిబ్రవరి 14 : ప్రపంచంలో అత్యంత విలువైన ద్విచక్ర వాహన సంస్థల్లో ఒకటైన బజాజ్ ఆటో.. దేశీయ మార్కెట్లోకి మరో పల్సర్ మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. యాంటి బ్రేకింగ్ సిస్టమ్(ఏబీఎస్)తో తయారైన పల్సర్ ఎన్ఎస్125 బైకు ధర రూ.1, 06, 739గా నిర్ణయించింది. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. పాత మాడల్‌తో పోలిస్తే ఈ నయా బైకును ఆధునీకరించినట్లు, ముఖ్యంగా ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్, డిజిటల్ కన్సోల్, బ్లూటూత్ కనెక్టివిటీ, యూఎస్‌బీ చార్జర్ వంటి టెక్నాలజీతో తయారు చేసింది. 125 సీసీ సెగ్మెంట్‌లో అత్యంత శక్తివంతమైన ఈ బైకు 12 పీఎస్‌ల శక్తినివ్వనున్నది.

## రుణగ్రహీతలకు ఎస్బీఐ శుభవార్త..

### ఈబీఎల్ఆర్, ఆర్ఎల్ఎల్ఆర్ రుణాలపై వడ్డీరేటు తగ్గింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) రుణ గ్రహీతలకు శుభవార్తను అందించింది. ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్-బేస్డ్ లెండింగ్ రేటు(ఈబీఎల్ఆర్), రెపో లింక్డ్ లెండింగ్ రేటు(ఆర్ఎల్ఎల్ఆర్)తో అనుసంధానమైన రుణాలపై వడ్డీరేట్లను పావు శాతం మేర తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నది. దీంతో గృహ, వ్యక్తిగత రుణాలతోపాటు ఇతర రుణాలపై చెల్లించే ఈఎంఐలు తగ్గనున్నాయి. ఈ నూతన రేట్లు శనివారం నుంచి అమలులోకి వచ్చాయి. రిజర్వుబ్యాంక్ ఇటీవల రెపోరేటును 6.50 శాతం నుంచి 6.25 శాతానికి తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ఎస్బీఐ ఈ నిర్ణయం తీసుకున్నది. దీంతో ఈబీఎల్ఆర్ రేటు పావు శాతం తగ్గించడంతో రేటు 9.15 శాతం నుంచి 8.90 శాతానికి దిగొచ్చింది. అలాగే ఆర్ఎల్ఎల్ఆర్ కూడా 8.50 శాతానికి దించింది. ఆర్బీఐ విధించిన రెపోరేటు ఆధారంగా బ్యాంకులు దీనికి అనుగుణంగా రుణాలపై వడ్డీరేట్లను నిర్ణయిస్తుంటాయి. సెంట్రల్ బ్యాంక్ గతవారంలో రెపోరేటును తగ్గించడంతో బ్యాంకులు ఒక్కొక్కటి రుణాలపై వడ్డీరేటును తగ్గిస్తున్నాయి. ఎస్బీఐ కూడా ఈ నిర్ణయం తీసుకున్నది. కానీ, మార్జినల్ కాస్ట్-బేస్డ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్ఆర్), బేస్‌రేటు, బెంచ్‌మార్క్ ప్రైమ్ లెండింగ్ రేటు(బీపీఎల్ఆర్)ని యథాతథంగా ఉంచింది బ్యాంక్. ఎస్బీఐకి రూ.30 కోట్లు.. తెలంగాణకు చెందిన రిఫైనరీ కంపెనీ శీతల్ రిఫైనరీస్ లిమిటెడ్, మరికొన్ని సంస్థల రుణ మోసం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రూ.30 కోట్లకుపైగా విలువైన ఆస్తులను రికవరీ చేసి ఎస్బీఐకి అప్పగించింది. మరిన్ని బ్యాంకులు కూడా.. ఎస్బీఐ బాటలోనే మరిన్ని బ్యాంకులు వడ్డీరేట్లను తగ్గించాయి. వీటిలో కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లు ఉన్నాయి. దీంట్లో కెనరా బ్యాంక్ ఆర్ఎల్ఎల్ఆర్‌తో అనుసంధానమైన రుణాలపై వడ్డీరేటును 9.25 శాతం నుంచి 9 శాతానికి దించింది. మరోవైపు బ్యాంక్ ఆఫ్ బరోడా కూడా బీఆర్ఎల్ఎల్ఆర్ వడ్డీరేటును 8.90 శాతానికి దించింది. ఈ వడ్డీరేట్లు ఈ నెల 10 నుంచే అమలులోకి వచ్చాయి. అలాగే ఈ నెల 7 నుంచి అమలులోకి వచ్చేలా బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్ఎల్ఎల్ఆర్ రేటుని 9.35 శాతం నుంచి 9.10 శాతానికి తగ్గించింది. ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ కూడా 9.10 శాతానికి తగ్గించగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా రెపోతో అనుసంధానమై రుణాలపై వడ్డీరేటును 9.25 శాతం 9 శాతానికి తగ్గించింది.

# అంగన్వాడీల జీతాలు పెంచాల్సిందే

## బడ్జెట్ కేటాయింపులు చేయండి

అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ డిమాండ్

విశాఖపట్టణం,ఫిబ్రవరి17(ఆర్ఎన్ఎ): అంగన్వాడీల జీతాలు పెంపుదల చేస్తూ రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సుబ్బారావమ్మ డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్స్, ఆయాలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం జివిఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ముందుగా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2019 సంవత్సరం నుండి అంగన్వాడీలుకి వేతనాలు పెంచలేదన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఉన్నప్పుడు అంగన్వాడీ 42 రోజులపాటు సమ్మె చేయటంతో, ప్రభుత్వం దిగివచ్చి తమ యూనియన్ తో ఒప్పందం చేసుకుందన్నారు. ఒప్పందం ప్రకారం 2024 జూలై నెల నుంచి వేతనాలు పెంచాల్సి ఉందని చెప్పారు.అయితే ఆనాటి నుంచి ఈనాటి వరకు ఒప్పందం అమలు కాలేదని, వేతనాలు పెంపు చేయలేదని ఆరోపించారు. ఒప్పందం ప్రకారం వేతనాల పెంచాలన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు గ్యారంటీ అమలు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. అది కూడా అమలకు నోచుకోలేదన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేసే మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్స్ గా మారుస్తూ జిఓ ఇవ్వాలన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనంగా రూ.26 వేలు చెల్లించాలన్నారు. అంగన్వాడీలపై పని ఒత్తిడి, యాప్ ల ఒచ్చిడి తగ్గించాలన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తూ,అంగన్వాడీ హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇవే డిమాండ్ల తో రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల వద్ద ఈరోజు అంగన్వాడీలు నిరసన చేపట్టారని తెలిపారు. బ్జడెట్ సమావేశాల సందర్భంగా అంగన్వాడీల జీతాల పెంపుపై స్పష్టమైన ప్రకటన చేయకపోతే, తమ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి కుమార్, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎం. వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# గుంటూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

### కూలీలతో వెళుతున్న ఆటోను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

### ఘటనాస్థిలోనే ముగ్గురు మహిళా కూలీల దుర్మరణం

### ప్రధా ఘటనపై సిఎం చంద్రబాబు, మంత్రుల దిగ్భ్రాంతి

### క్షతగాత్రులకుమెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

గుంటూరు : గుంటూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కూలీ మహిళలు ప్రయాణిస్తున్న ఆటోను పల్లె వెలుగు బస్సు ఢీ కొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదంలో ఏడుగురు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలికి చేరుకున్నారు. గాయపడిన వారిని గుంటూరు జీజీహెచ్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. సుద్ధపల్లి నుండి కంతేరుకు 10 మంది మహిళా కూలీలు సోమవారం ఉదయం ఆటోలో బయల్దేరారు. చేబ్రోలు మండలం నారా కోడూరు–బుడంపాడు గ్రామాల మధ్య గుంటూరు డిపోకు చెందిన పల్లె వెలుగు బస్సు.. ఆటోను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. మృతులు సుద్ధపల్లికి చెందిన అల్లంశెట్టి అరుణ, కుర్రా నాంచారమ్మ, తోట సీతారాములుగా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మహిళలు మృతి చెందిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో వ్యవసాయ కూలీల మృతిపై సీఎం విచారం వ్యక్తం చేశారు. కూలీ పనుల కోసం వెళ్తున్న మహిళలు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విచారకరమన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రోడ్డు ప్రమాదంపై మంత్రి నాదెండ్ల మనోహర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ముగ్గురు మహిళలు మృతి చెందడం దురదృష్టకరమని అన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. మృతి చెందిన వ్యవసాయ కూలీల కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి... బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రమాదంలో ముగ్గురు కూలీలు దుర్మరణం చెందిన ఘటన కలచి వేసిందని జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి కందుల దుర్గేష్ విచారం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం ప్రమాద వార్త తెలిసిన వెంటనే జిల్లా అధికారులతో మంత్రి దుర్గేష్ ఫోన్లో మాట్లాడి వివరాలు ఆరా తీశారు. అనంతరం జీజీహెచ్ లో క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. పొట్టకూటి కోసం కూలీ పనులకు వెళుతూ ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, మృతుల కుటుంబాలను ప్రభుత్వం తరపున ఆదుకుంటామన్నారు.ఈ సందర్భంగా మృతి చెందిన వ్యవసాయ కూలీల కుటుంబాలకు మంత్రి దుర్గేష్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారిని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర పరామర్శించారు. జీజీహెచ్‌లో మృతుల కుటుంబ సభ్యులను ధూళిపాళ్ల ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మహిళా కూలీలు దుర్మరణం చెందడం విచారకరమన్నారు. చనిపోయిన వారందరూ కూడా రెక్కల కష్టం మీద జీవించేవారు కావడం బాధాకరమని అన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జీజీహెచ్ వైద్యులకు సూచించామని తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన మహిళల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. బాధితులకు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన రహదారిని మరింత విస్తరించే అంశం ఎంపీల ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర పేర్కొన్నారు.

# ఉమ్మడిగా కృషి చేస్తేనే గెలుపు

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పనిచేయాలి

### కూటమి నేతలకు చంద్రబాబు సూచనలు

అమరావతి : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లలో ఉమ్మడిగా నాయకులు పనిచేయాలని సిం చంద్బాబు కూటమి నేతలకు సూచించారు. దీనికి ఎక్కువ సమయం లేదని, మూడు పార్టీల నాయకులు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ప్రతి ఎన్నికా పరీక్ష లాంటిదేనని కూటమి అభ్యర్థులు గెలిచి తీరాలన్నారు. ఉమ్మడి గుంటూరు, కృష్ణా, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలతో చంద్రబాబు ఆదివారం టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా టెలిగ్రాం బాట్‌లో క్యాంపెయినింగ్ వివరాలు నమోదు చేయని వారి పేర్లు చదివి వినిపించారు. వివరాల్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. 'ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు రోజూ పనిచేస్తున్నాం. వ్యవస్థల్ని గాడిలో పెట్టి అభివృద్ధి, సంక్షేమం ప్రారంభించాం. బ్రాండ్ ఏపీతో పెట్టుబడులు సాధించి యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నాం. రూ.ఏడు లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నాం. నైపుణ్యాభివృద్ధికి స్కిల్ సెంటర్లు ఏర్పాటు కానున్నాయి. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బకాయిల్ని చెల్లిస్తున్నాం. వీటన్నింటినీ ప్రజలకు తెలియజేయండి. సార్వత్రిక ఎన్నికల్లో వచ్చిన దానికంటే ఎక్కువ మెజారిటీ రావాలి' అని చంద్రబాబు అన్నారు.

# శ్రీశైలంలో 19 నుంచి శివరాత్రి బ్రహ్మోత్సవాలు

### సిఎం చంద్రబాబును ఆహ్వానించిన ఆలయ అధికారులు

అమరావతి : శ్రీశైలం శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవాలయంలో ఈనెల 19 నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలుమొదలుకానున్నాయి. బ్రహ్మోత్సవాల కోసం దేవాలయ అధికారులు అన్ని ఏర్పాట్ల పూర్తి చేశారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆహ్వానం అందించారు భ్రమరాంభ మల్లికార్జున స్వామి ఆలయ ఈవో ఎం.శ్రీనివాసరావు, పండితులు, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సిఎంను కలిసి పత్రిక అందచేసి ఆహ్వానించారు. శ్రీశైలం మహాక్షేత్రంలో ఈనెల 19వ తేదీ నుంచి మార్చి 1 వరకు శివరాత్రి మహోత్సవాలు జరుగుతున్నాయని సీఎంకు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు రావాలని సీఎం చంద్రబాబును ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎంకు ఆలయ పండితులు స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా సీఎంకు ఆలయ పండితులు స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందించి ఆశీర్వదించారు.శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర రోడ్లు / భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డిని శ్రీశైలం దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు, ఆలయ ప్రధాన అర్చకులు, పురోహితులు ఆహ్వానించారు. సోమవారం సచివాలయంలో మంత్రిని శ్రీశైలం ఆలయ ఈవో మర్యాదపూర్వంగా కలిసి.. బ్రహ్మోత్సవాలకు ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం మంత్రికి తీర్థ ప్రసాదాలు అందజేసిన ఆలయ పురోహితులు, వేద పండితులు.. వేదాశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా మహా శివరాత్రిని పురస్కరించుకుని జరుగుతున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఆలయ ఈవోను అడిగి తెలుసుకున్నారు మంత్రి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దర్శన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే భక్తుల సౌకర్యార్థం తీసుకోవాల్సిన భద్రతా చర్యలు.. క్యూలైన్లలో రద్దీ నివారణ వంటి అంశాలపై తీసుకోవాల్సిన చర్యలపై ఆలయ ఈవోకు మంత్రి జనార్థన్ రెడ్డి పలు సూచనలు చేశారు.

# రాజకీయ కక్షతోనే కేసులు బనాయించారు

### బెయిల్ పిటిషన్ దాఖలుచేసిన వంశీ

విజయవాడ : గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తరపున ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో న్యాయవాదులు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ పిటిషన్‌తో పాటుగా వంశీ మెడికల్ రిపోర్టులతో మరో పిటిషన్ కూడా ఇచ్చారు. ఆరోగ్య పరిస్థితుల రీత్యా ప్రత్యేక వైద్య వసతులు, ఇంటి నుంచే ఆహారం అందించే సదుపాయం కల్పించాలని కోరారు. మరోవైపు.. ఇప్పటికే వంశీని కస్టడీకి కోరుతూ పోలీసులు పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తన బెయిల్ పిటిషన్‌లో వంశీ కీలక అంశాలను వెల్లడించారు. బెయిల్ పిటిషన్‌లో భాగంగా వంశీ..'తనపై రాజకీయ, వ్యక్తిగత కక్షతో కేసులు నమోదు చేశారు. సత్య వర్ధన్‌ను తాను కిడ్నాప్ చేశాననేది అక్రమంగా పెట్టిన కేసు. తన తల్లితో కలిసి ఆటోలో కోర్టుకి వచ్చినట్టు సత్య వర్ధన్ కోర్టుకు తెలిపాడు. గతంలో కోర్టుకు హాజరు కావాలని పలుమార్లు నోటీసులు కోర్టు ఇస్తే సత్య వర్ధన్ వచ్చారు. కేసుతో తనకు సంబంధం లేదని తనను ఎవరూ తిట్టలేదని పోలీసులకు కూడా గతంలోనే సత్య వర్ధన్ స్టేట్ మెంట్ ఇచ్చారు. అదే విషయాన్ని మళ్లీ కోర్టుకు సత్య వర్ధన్ తెలిపారు తప్ప నా ప్రమేయం లేదు' అని తెలిపారు. ఇక, మెడికల్ గ్రౌండ్స్‌లో బెయిల్ మంజూరు చేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. తనకు ఆరోగ్య సమస్యలు ఉన్నాయని మరో పిటిషన్ దాఖలు చేశారు. వెన్నుపూస నొప్పి కారణంగా జైలులో తనకు బెడ్ ఏర్పాటు చేసుకునేందుకు అనుమతించాలని, ఇంటి నుంచి ఆహారం తెప్పించుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ పిటిషన్‌లో పేర్కొన్నారు.

## ఉమేశ్ హత్యకేసులో ఐదురుగిరి అరెస్ట్: డిసిపి కోటిరెడ్డి

హైదరాబాద్ : మేడ్చల్‌లో ఆదివారం పట్టపగలు జరిగిన ఉమేశ్ హత్య కేసు వివరాలను డీసీపీ కోటిరెడ్డి వివరించారు. ఈ కేసులో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశామని చెప్పారు. నిందితుల నుంచి 2 కత్తులు, 4 ఫోన్లు, 2 బైక్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు. 'హతుడు ఉమేశ్‌పై కామారెడ్డి పీఎస్‌లో 14 కేసులు ఉన్నాయి. మద్యానికి బానిసై కుటుంబసభ్యులను వేధించేవాడు. అతడి తీరుతో విసిగిపోయి సోదరుడు రమేశ్ హత్య చేశాడు. నలుగురితో కలిసి ఈ దారుణానికి పాల్పడ్డాడు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాం' అని డీసీపీ తెలిపారు. మేడ్చల్‌లో జాతీయ రహదారి–44పై పట్టపగలు అందరూ చూస్తుండగానే ఉమేశ్‌ను అతని సొంత తమ్ముడు, చిన్నాన్న కుమారుడు వెంటాడి, వేటాడి కత్తులతో పొడిచి చంపిన ఘటన కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే.

## ప్రతిష్ఠాత్మక స్కోచ్ గోల్డ్ అవార్డు ఎపి సొంతం

### గెలుచుకున్న ఏపీ సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్

న్యూఢిల్లీ : మొట్టమొదటి సారిగా ప్రతిష్టాత్మక స్కోచ్ గోల్డ్ అవార్డును ఏపీ సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ గెలుచుకున్నది. ఈ సంవత్సరం అన్ని రాష్ట్రాలను వెనక్కు నెట్టి స్కోచ్ గోల్డ్ అవార్డును సొంతం చేసుకున్నది. ఏపీ సైనిక్ వెల్ఫేర్ శాఖను ఎపీ సైనిక్ వెల్ఫేర్ అధికారులను అభినందించారు. కేంద్రీయ సైనిక్ బోర్డ్, రాష్ట్ర హోమ్ మంత్రి వంగల పూడి అనిత , హోమ్ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజీత్‌సోమవారం నాడు విజయవాడ సైనిక్ వెల్ఫేర్ రాష్ట్ర డైరెక్టర్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది తో కలిసి స్కోచ్ గోల్డ్ అవార్డు గెలుపు ఆనందాన్ని పంచుకున్న డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకట్ రెడ్డిని పలువురు అభినందించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ ప్రతిష్మాత్మక స్కోచ్ గోల్డ్ అవార్డు ను గెలుచుకుంది. ఇండియా లో ఏ రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ డిపాటంమెంట్ కు దక్కని గౌరవంఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ స్వంతం చేసుకుంది. స్కోచ్ అవార్డు కమిటీ ఆహ్వానం మేరకు ఏపీ సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకట్ రెడ్డి శనివారం నాడు న్యూ ఢిల్లీ ఇండియా హాబిటేట్ సెంటర్ లో స్కోచ్ అవార్డు కమిటీ చైర్మన్ సమీర్ కొచ్చర్ ద్వారా ప్రతిష్మాత్మక స్కోచ్ గోల్డ్ అవార్డును అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖలో మాజీ సైనికులు, యుద్ధ వీరుల వీర మాతలు, వీర నారీలు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం, ఉపాధి, పునరావాసం , ఈ–గవర్నెన్స్, పబ్లిక్ గ్రీవెన్స్ ను త్వరిత గతిన పరిష్కరించడం, ఇన్నోవేటివ్ ఇనీషియేటివ్స్ తదితర అంశాల్లో స్కోచ్ గోల్డ్ అవార్డు జ్యూరీ కమిటీ అవార్డు కోసం పోటీ పడిన అన్ని రాష్ట్రాల సైనిక సంక్షేమ శాఖ ల పనితీరును సునిశిత పరిశీలన చేసి ప్రతిష్మాత్మక స్కోచ్ గోల్డ్ అవార్డును మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ కు అందించారు. స్కోచ్ గోల్డ్ అవార్డు ను గెలుచుకున్న ఏపీ సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకట్ రెడ్డి, అధికారులను రాష్ట్ర హోమ్,సైనిక సంక్షేమ శాఖ మంత్రి వంగలపూడి అనిత , కేంద్ర ప్రభుత్వ మాజీ సైనికుల సంక్షేమ శాఖ కార్యదర్శి డా. నితెన్ చంద్ర , కేంద్రీయ సైనిక్ బోర్డ్ సెక్రటరీ బ్రిగేడియర్ డి ఎస్ బసేరా, రాష్ట్ర హోమ్ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజీత్ అభినందించారు. అలాగే, సోమవారం నాడు విజయవాడ మొగల్రాజపురం లో ఉన్న రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది తో కలిసి స్కోచ్ గోల్డ్ అవార్డు గెలుపు ఆనందాన్ని డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకట్ రెడ్డి పంచుకుంటూ ప్రతిష్మాత్మక స్కోచ్ గోల్డ్ అవార్డు ను గెలుచుకోవడం మన రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ కు ఎంతో గర్వకారణం అని , దేశ రక్షణ సేవ చేసిన మాజీ సైనికులు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం , ఉపాధి, పునరావాసం కోసం ప్రత్యేకంగా ఆంధ్ర ప్రదేశ్ మాజీ సైనికుల కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి కార్పస్ ఫండ్ గా రూ 10 కోట్లు ప్రకటించిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హెచ్ ఆర్ డీ మినిస్టర్ నారా లోకేష్, హోమ్ మంత్రి వంగలపూడి అనిత , హోమ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కుమార్ విశ్వజీత్ ఎంతో కృషి చేస్తున్నారని వారికి సైనిక సంక్షేమ శాఖ , మాజీ సైనికుల తరపున డైరెక్టర్ బ్రిగేడియర్ వి. వెంకట్ రెడ్డి కృతజ్ఞతలను తెలిపారు. అలాగే అవార్డు కోసం కృషి చేసిన అధికారులను, సిబ్బందిని డైరెక్టర్ అభినందించారు.

# ఎపిలో ఆందోళనకరంగా జీబీఎస్ కేసులు

### వివిధ జిల్లాల్లో 17 జీబీఎస్ కేసులు నమోదు

### ప్రమాదం లేదంటున్న మంత్రులు

అమరావతి : ఏపీలో గులియన్–బారీ సిండ్రోమ్ జీబీఎస్ కేసులు పెరుగుతున్నాయి. ఇప్పటికే ఇద్దరు మృతి చెందగా ఇప్పటికే 59 కేసులు నమోదు అయ్యాయి. ఇంకా కొన్ని చోట్ల కేసులు పెరుగుతున్నాయి. ఆరు జిల్లాల్లో జీబీఎస్ కేసులు నమోదయినట్టు అధికారులు గుర్తించారు. జిబిఎస్ కేసులతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. ఆస్పత్రుల్లో మందులను అందుబాటులో ఉంచింది. ఎలాంటి ప్రమాదం లేదని మంత్రులు డోలా బాలవీరాంజనేయ స్వామి, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ప్రకటించారు. ఇంట్రా వీనస్ ఇమ్యూనో గ్లోబిన్ ఇంజెక్షన్ చేయించుకోవాలని వైద్యారోగ్యశాఖ సూచిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల వ్యాక్సీన్లను అందుబాటులో ఉంచినట్టు వైద్యారోగ్యశాఖ తెలిపింది. ఎన్టీఆర్ వైద్య సేవకింద ఉచిత చికిత్సను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. జీబీఎస్ బాధితులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యారోగ్యశాఖ ప్రకటించింది. ఈ ఇంజెక్షన్లను తీసుకోకుండానే 80 శాతం మంది రికవరీ అయ్యారని వెల్లడించింది. జీబీఎస్ కేసులపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.ఈ వ్యాధితో ఏపీలో ఇప్పటివరకూ ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు గుంటూరు జిల్లాను జీబీఎస్ బెంబేలెత్తిస్తోంది. ఈ వ్యాధితో గుంటూరు జీజీహెచ్‌లో కమలమ్మ అనే వృద్ధురాలు ఆదివారం నాడు మృతిచెందింది. కాగా, జీజీహెచ్‌లో కొత్తగా మరో 8 కేసులు నమోదు కావడం తీవ్ర కలకలం రేపుతోంది. వీరిలో ఆశీర్వాదం అనే వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. బాధితుడికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. బాధితుల్లో ఇద్దరు కోలుకుని ఇంటికి వెళ్లిపోగా.. మరో నలుగురు సాధారణ వార్డుల్లో




చికిత్సపొందుతున్నట్లు వైద్యులు తెలిపారు.కాగా, ప్రకాశం జిల్లా కొమరోలు మండలం అలసందలపల్లి గ్రామానికి చెందిన కమలమ్మ(50) జీబీఎస్ బారినపడ్డారు. ఈనెల 2న రాత్రి తీవ్ర కండరాల నొప్పితో బాధపడుతున్న ఆమెను కుటుంబసభ్యులు గిద్దలూరు ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఈనెల 3న గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు కమలమ్మకు జీబీఎస్ పాజిటివ్‌గా నిర్ధారించారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో వృద్ధురాలు ఆదివారం నాడు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఆరేళ్ల బాలుడు సైతం గత వారం ఈ వ్యాధితో మృతిచెందాడు. అయితే వ్యాధి లక్షణాలు ప్రారంభంలో అందరిలో ఒకేలా ఉండడం లేదని వైద్యులు చెబుతున్నారు. ఒక్కొక్కరిలో ఒక్కోలా లక్షణాలు బయటపడుతున్నట్లు వివరిస్తున్నారు. వ్యాధి ముదిరిన తర్వాత ఆస్పత్రికి రావడంతోనే మరణాలు సంభవిస్తున్నట్లు పేర్కొంటున్నారు. కొందరిలో దగ్గు, జ్వరంతోపాటు కాళ్లు పట్టేయడం వంటి లక్షణాలు కనిపిస్తున్నాయని చెబుతున్నారు. మరికొందరిలో విరేచనాలతో వ్యాధి లక్షణాలు ప్రారంభం అవుతున్నాయని వెల్లడిస్తున్నారు. ఈ వ్యాధి నరాలపై ప్రభావం చూపుతోందని, యాంటీబాడీలతో శరీరాన్ని దెబ్బతీస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. 10 నుంచి 15 రోజుల వ్యవధిలో మె?త్తం నాడీవ్యవస్థ, మెదడుపై ప్రభావం చూపుతోందని అంటున్నారు. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని చెబుతున్నారు. విజయనగరం, విజయవాడ, అనంతపురంలో ఒక్కో కేసు చొప్పున.. కాకినాడలో 4, గుంటూరు, విశాఖలలో 5 చొప్పున జీబీఎస్ కేసులు నమోదు అయ్యాయి. ఈ నరాల సంబంధిత వ్యాధి కేసులు రాష్ట్రంలో ఒక్కసారిగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. లక్ష మందిలో ఒక్కరికి మాత్రమే సోకే అత్యంత అరుదైన వ్యాధిగా జీబీఎస్ సిండ్రోమ్ గుర్తించబడింది. రోగనిరోధక శక్తిని జీబీఎస్ సిండ్రోమ్ నశింపజేస్తుంది. అతిగా ఇన్ఫెక్షన్లు, వాక్సిన్‌లు, సర్జరీలు, ట్రామా, జన్యుపరంగానూ జీబీఎస్ వ్యాధి వచ్చే అవకాశం ఉంది. కండరాల బలహీనత, తిమ్మిరి, నడవలేకపోవటం, మింగలేకపోవటం, శ్వాస ఆడకపోవటం లాంటివి ఈ జీబీఎస్ వ్యాధి లక్షణాలు. ఇంట్రా వీనస్ ఇమ్యూనో గ్లోబిన్ ఇంజెక్షన్ చేయించుకోవాలని వైద్యారోగ్యశాఖ సూచిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల వ్యాక్సీన్లను అందుబాటులో ఉంచినట్టు వైద్యారోగ్యశాఖ తెలిపింది.



# రెడ్ చీరలో అదరగొడుతున్న దేత్తడి హారిక..

దేత్తడి హారిక.. ఈ చిన్నదాని గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. యూట్యూబ్ స్టార్ గా తెలుగు రాష్ట్రాల్లో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. తెలంగాణ యాసలో మాట్లాడుతూ.. యూట్యూబ్ లో అందరికీ ఇచ్చిపడేసే వీడియోలతో నెట్టింట బాగా పాపులర్ దేత్తడి హారిక. సోషల్ మీడియా ద్వారా వచ్చిన క్రేజ్ తో ఈ చిన్నది బిగ్ బాస్ గేమ్ షోలో అవకాశం అందుకుంది. నాగార్జున హోస్ట్ గా చేసిన బిగ్ బాస్ సీజన్ 4లో కంటెస్టెంట్ గా పాల్గొంది. హౌజ్‌లో తనదైన అల్లరి పనులతో టాప్ 5లో నిలిచి అందరి దృష్టిని ఆకర్షించింది. తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంటులో కొన్ని ఫొటోస్ షేర్ చేసింది ఈ భామ. 9 సెప్టెంబర్ 1997న తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఓ హిందూ కుటుంబంలో జన్మించింది అందాల తార అలేఖ్య హారిక. ఈ బ్యూటీకి వంశీ కార్తీక్ అనే ఒక సోదరుడు కూడా ఉన్నాడు. సోషల్ మీడియాలో ఈ చిన్నదాన్ని ఫాలో అయ్యేవారి సంఖ్య ఎక్కువే.. హైదరాబాద్ లోని ఓ పాఠశాలలో స్కూలింగ్ విద్య పూర్తిచేసింది. మెహదీపట్నంలో ఉన్నసెయింట్ ఆన్స్ కళాశాల నుంచి బ్యాచలర్ అఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ నుంచి డిగ్రీ పట్టా పొందింది ఈ వయ్యారి భామ. అలేఖ్యకు చిన్నప్పటి నుంచి డ్యాన్స్‌పై మక్కువ ఎక్కువ. చిన్నప్పటి నుంచి కొరియోగ్రాఫర్ కావాలని కోరిక. 2015లో ఆమె హైదరాబాద్‌లోని అమెజాన్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో ఎగ్జిక్యూటివ్‌గా చేరారు. అలేఖ్య దాదాపు మూడు సంవత్సరాలు అక్కడ పని చేసింది. ఆతర్వాత సోషల్ మీడియాలో పాపులర్ అయ్యింది. కొన్ని సినిమాల్లోనూ నటించింది. అలాగే ప్రైవేట్ ఆల్బమ్స్ లోనూ నటించింది దేత్తడి హారిక.




# రెండో సినిమా పాన్ ఇండియా హీరోతో దూసుకెళ్తున్న ప్రీతి ముకుందన్

టాలీవుడ్ ను కొత్త అందాలు పలకరిస్తున్నాయి. అలా టాలీవుడ్‌కు పరిచయమైన భామే ప్రీతి ముకుందన్. ఈ చిన్నది ఇటీవలే టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలో నటిస్తుంది. ఇప్పుడు కన్నప్ప సినిమాతో మరోసారి ప్రేక్షకులను కవ్వించనుంది ప్రీతి ముకుందన్మంచు విష్ణు హీరోగా నటిస్తున్న కన్నప్ప సినిమా పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మొన్నామధ్య కన్నప్ప సినిమాలో నెమలి పాత్రలో ప్రీతి ముకుందన్ నటిస్తుందని అనౌన్స్ చేస్తూ ఓ అందమైన పోస్టర్ వదిలారు. ప్రీతి ముకుందన్ టీవీ షోలో నృత్య ప్రదర్శనలలో తన కెరీర్ ను ప్రారంభించింది. ప్రీతి ముకుందన్ మొదటి మ్యూజిక్ ఆల్బమ్ 'ముత్తు ము2' యూట్యూబ్ లో 4.2 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి పేరొందినది. ఆతర్వాత ఈ చిన్నదానికి సినిమా ఆఫర్స్ వచ్చాయి. శ్రీవిష్ణు సరసన 'ఓం భీమ్ బుష్' సినిమాతో హీరోయిన్ గా మారింది.'ఓం భీమ్ బుష్' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమాలో ప్రీతి ముకుందన్ అందంతో పాటు అభినయంతోనూ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు కన్నప్ప సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ చిన్నది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలు చుస్తే నోరెళ్లబెట్టాల్సిందే.. ఈ ఫొటోలకు కుర్రాళ్ళు రొమాంటిక్ కామెంట్స్ చేస్తున్నారు.

# ఆర్‌సీ16ని నెక్ట్‌లెవల్‌కు తీసుకెళ్తున్న బుచ్చిబాబు

అగ్ర హీరో రామ్‌చరణ్‌కి ఇమిడియట్‌గా హిట్ కావాలి. దర్శకుడు బుచ్చిబాబు సాన ద్వితీయ విఘ్నాన్ని అధిగమించాలి. అందుకే వారిద్దరికీ 'ఆర్‌సి 16'(వర్కింగ్ టైటిల్) కీలకం. ప్రీప్రొడక్షన్ నుంచే ఈ సినిమాపై బుచ్చిబాబు ప్రత్యేక శ్రద్ధ కనబరచడానికి కారణం అదే. క్రీడా నేపథ్యంలో సాగే పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నది. తాజాగా ఈ సినిమా కథకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో వినిపిస్తున్నది. ఈ సినిమాలో ఓ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ ఉంటుందట. ఈ ఎపిసోడ్ సినిమాలో కీ రోల్ పోషిస్తుందని టాక్. అందుకే ఈ ఎపిసోడ్‌ని ఎమోషనల్‌గా ప్లాన్ చేశాడట బుచ్చిబాబు. రీసెంట్‌గా విడుదలైన రామ్‌చరణ్ 'గేమ్‌ఛేంజర్'లోనూ ఓ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ ఉన్న విషయం తెలిసిందే. ఆ ఎపిసోడ్‌పై ఆడియన్స్‌లో మిశ్రమ స్పందన వచ్చింది. కానీ 'ఆర్‌సి 16' ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌ని మాత్రం నెక్ట్స్ లెవల్‌లో ప్లాన్ చేశారట బుచ్చిబాబు. నెక్ట్స్ షెడ్యూల్‌లో ఈ బిగ్ ఎపిసోడ్‌ని చిత్రీకరిస్తారని సమాచారం. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో శివరాజ్‌కుమార్, జగపతిబాబు కీలక పాత్రలు పోషిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి సంగీతం: ఏఆర్ రెహమాన్, మైత్రీమూవీమేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.







# ఆ రోజు కోసం ఎదురుచూస్తున్నా

ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన మనసులోని కోరికను బయటపెట్టేసింది సహజనటి సాయిపల్లవి. ఆమెకు జాతీయ అవార్డు అందుకోవాలని ఎంతో ఆశగా ఉందట. దానికి బలమైన కారణం కూడా ఉందట. ఆ విషయం గురించి ఆమె మాట్లాడుతూ 'పెళ్లప్పుడు కట్టుకోమని మా మామ్మ నాకు ఓ చీర ఇచ్చింది. అప్పుడు నాకు 21ఏళ్లు. అప్పటికింకా నేను సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వలేదు. అసలు ఆ ఆలోచనే లేదు. పెళ్లి చేసుకునేటప్పుడు కట్టుకుందామని ఆ చీర దాచుకున్నాను. కొనేళ్లకు అనుకోకుండా 'ప్రేమమ్'తో నటిని అయ్యాను. 'ఫిదా'తో మంచి పేరొచ్చింది. ఏదో ఒక రోజు తప్పకుండా ఒక ప్రతిష్టాత్మక అవార్డు కూడా అందుకుంటాననే నమ్మకం వచ్చింది. అందుకే.. జాతీయ అవార్డు అనేది నిజంగా నాకొస్తే.. అప్పుడు మా మామ్మ ఇచ్చిన చీర కట్టుకొని ఆ అవార్డు అందుకోవాలి అని నిశ్చయించుకున్నా. నిజంగా అవార్డు వచ్చినా, రాకపోయినా.. ఆ చీర ధరించే వరకూ ఆ ఒత్తిడి మాత్రం నన్ను వదలదు.' అంటూ చెప్పుకొచ్చింది సాయిపల్లవి. నిజానిక్కూడా ఈ దఫా సాయిపల్లవికి నేషనల్ అవార్డు పక్కా అని పలువురి అభిప్రాయం. 'అమరన్'లోని ఆమె నటనకు తప్పకుండా అవార్డు వస్తుందని చాలామంది నమ్ముతున్నారు. అదే జరిగితే సాయిపల్లవి ఒత్తిడీ తీరుతుంది. అభిమానుల ఆకాంక్షా నెరవేరుతుంది.



# ఆ హీరో తెగ ఇబ్బంది పెట్టేవాడు : శ్వేతబసు

మొదటి సినిమాతోనే కుర్రకారును హృదయాల్లో ప్రత్యేక క్రేజ్ తెచ్చుకుంది. కొన్నేళ్లుగా ఆమె తెలుగు సినిమాకు దూరంగా ఉంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన కెరీర్ గురించి మాట్లాడారు. ఒక తెలుగు సినిమా సెట్‌లో దారుణంగా అవమానించారని అన్నారు. ఆ సెట్‌లో ప్రతిఒక్కరూ శరీరాకృతి విషయంలో ఎంతగానె ఎగతాళి చేశారని చెప్పారు. ఆ మాటలు ఎంతగానో బాధించాయని ఆవేదన వ్యక్తం చేశారు. "నటిగా నేను సంతృప్తిగానే ఉన్నా. నాకు నచ్చిన సినిమాలు చేశాను. ప్రస్తుతం టెలివిజన్ ఇండస్ట్రీలో రాణిస్తున్నాను. కెరీర్ పరంగా ఇబ్బందిపడిన సందర్భాలు కొన్ని ఉన్నాయి. ముఖ్యంగా ఒక తెలుగు సినిమా సెట్‌లో చాలా ఇబ్బందిపడ్డా. హీరోతో పోలిస్తే నేను ఎత్తు తక్కువగా ఉన్నానని సెట్‌లో ఉన్న ప్రతిఒక్కరూ నన్ను ఎగతాళి చ్టేసవారు. హీరో ఆరడుగులు ఉంటే ఈవిడేమో 5 అడుగులు ఉందని కామెంట్ చేసేవారు. ఇక, హీరోతో వచ్చిన సమస్య మరో స్థాయిలో ఉండేది. అతను ప్రతి సన్నివేశాన్ని మార్చేస్తుండేవాడు. గందరగోళానికి గురి చేసేవాడు. రీటేక్స్ ఎక్కువగా తీసుకునేవాడు. నిజం చెప్పాలంటే నాక్కూడా తెలుగు సరిగ్గా రాదు. కానీ, నేను ఏదో ఒకరకంగా డైలాగ్స్ నేర్చుకొని షూట్‌లో నడిపించేదాన్ని. అతను మాత్రం అలా కాదు. మాతృభాష తెలుగే అయినప్పటికీ అతనికి భాషపై పట్టు లేదు కానీ, నన్ను మాత్రం నా కంట్రోల్‌లో లేని నా ఎత్తు గురించి కామెంట్ చేసేవాడు. ఎత్తు అనేది వారసత్వంగా వస్తుంది కదా. దానికి నేనేం చేసేది. నాకు తెలిసి నేను అంత బాధపడిన సెట్ ఏదైనా ఉందంటే అదే" అని శ్వేతా బసు అన్నారు. 11 ఏళ్ల వయసులోనే నటిగా కెరీర్ ప్రారంభించింది శ్వేతా బసు ప్రసాద్. 'మక్డి' అనే సినిమా ఆమె నటించిన తొలి చిత్రం. 2008లో తెరకెక్కిన 'కొత్తబంగారు లోకం'తో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ సినిమా విజయం తర్వాత 'రైడ్', 'కాస్కో', 'కళవర్ కింగ్', 'ప్రియుడు', 'జీనియస్' వంటి చిత్రాల్లో యాక్ట్ చేశారు. 2018లో విడుదలైన 'విజేత' తర్వాత ఆమె తెలుగు సినిమాల్లో యాక్ట్ చేయలేదు. ప్రస్తుతం వెబ్‌సిరీస్‌లు, సీరియళ్లు చేస్తూ బిజీగా ఉంది. అప్పుడప్పుడు దర్శకత్వ శాఖలోనూ పని చేస్తుంటుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com